# కరీంనగర్ వార్త

గురువారం 15, డిసెంబర్ 2022 | 16 పేజీలు


## ఓటరు దరఖాస్తుల డిజిటలైట్ వెంటనే పూర్తి చేయాలి



2లో...

## రెండవ రోజు 48 నామినేషన్‌లు




2వ పేజీలో...

**మద్దతు దారులతో నెలకొన్న సందడి**

**బిఆర్ఎస్ మద్దతు అభ్యర్థిగా మాజీ సెస్ చైర్మన్ చిక్కాల నామినేషన్**

**చివరిరోజు నేడు భారీగా దాఖలు కానున్న నామినేషన్‌లు**

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 14, ప్రభాతవార్త: సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) ఎన్నికల నామినేషన్ రెండవ రోజు 48 మంది నామినేషన్‌లు దాఖలు చేశారు. బుధవారం సెస్ కార్యాలయంలో నామినేషన్‌లు దాఖలు చేయడానికి పలువురు అభ్యర్థులు తమ మద్దతు దారులతో తరలిరావడంతో సందడి నెలకొంది. ఉదయం 10 గంటల నుంచే సెస్ కార్యాలయానికి తరలివచ్చారు. జిల్లాలోని మండలాల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు వచ్చి నామినేషన్‌లను ఎన్నికల అధికారికి అందించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ పార్టీలు బలపరుస్తున్న అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్‌లు అందజేశారు.

## నేడు ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు బహిరంగ సభ

- తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారు
- బిఆర్ఎస్ అనేది వైరస్ అయితే బిజెపి వ్యాక్సిన్
- వ్యాక్సిన్ లేదా వైరస్ కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలి
- ప్రజల నుంచి 2237 వినతి పత్రాలు అందాయి
- రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగింది
- 17వ రోజు ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంచలన వాఖ్యలు



9వ పేజీలో...

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం తుర్కాసి నగర్ నుంచి ప్రారంభమైన, 17వ రోజు ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్ సంచలన వాఖ్యలు చేశారు. తుర్కాసి నగర్ నుంచి కురిక్యాల, కొండన్నపల్లి, వెదిరా, కోట్ల నరసింహులపల్లి, దేశరాజుపల్లి మీదుగా కొత్తపల్లి వరకు ప్రజా సంగ్రామ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించనున్న, 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు.

## అర్హులైన వారందరినీ ఓటరుగా నమోదు చేయాలి

2లో..

**కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో అర్హులైన వారందరిని, ఓటరుగా నమోదు చేయాలని కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, అధికారులకు సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

## అతిథులకు అందని జీతాలు



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషిచేస్తున్నామంటూ ఆచరణలో ఏమాత్రం అమలు చేయడం లేదు. విద్యార్థులకు పాఠాలు బోధించే అధ్యాపకులపై ఉదాసీనంగా వ్యవహరిస్తుంది. కొద్ది నెలలుగా వేతనాలు వారికి చెల్లించకపోవడంతో అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

9 లో..

# రెండవ రోజు 48 నామినేషన్‌లు









మొదటి పేజీ తరువాయి...

సిరిసిల్ల టౌన్ 2 స్థానానికి బిఆర్ఎస్ మద్దతు అభ్యర్థి దార్నం లక్ష్మినారాయణ, అడెపు చక్రపాణి, గాజుల బాలయ్య, కుసుమ విష్ణు ప్రసాద్, మడుపు వెంకట విజయబాస్కర్ రెడ్డి, నంది రమేష్ ముస్తాబాద్ స్థానానికి బిఆర్ఎస్ మద్దతు ఇస్తున్న సందుపట్ల అంజిరెడ్డి, తంగళపల్లి స్థానానికి భూపాల్‌రెడ్డి, వరిబాబు, మంచికట్ల సరస్వతి, మాజీ సెస్ ఛైర్మన్ చిక్కాల రామరావు, దుబ్బాక మల్లయ్య గంభీరావుపేట స్థానానికి కొక్కు దేవేందర్ యాదవ్, గంట అశోక్, మహమ్మద్ అక్బర్ ఖాన్, ఓరుగంటి నరసింహులువేములవాడ టౌన్ స్థానానికి చీకోటి అనురాద, వేములవాడ టౌన్ 2 స్థానానికి పిల్లి కనుకయ్య, బుర్ర శేఖర్, రుద్రంగి స్థానానికి అలూరి సంతోష్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస రెడ్డి, ఆకుల గంగారం, ఎం మల్లేశం, అల్లాడి కృష్ణ ప్రసాద్ కోనరావుపేట స్థానానికి కాంగ్రెస్ మద్దతు అభ్యర్థి కేతిరెడ్డి మోహన్‌రెడ్డి, గున్నాల లక్ష్మన్, దేవరకొండ తిరుపతి, బిజెపి మద్దతు ఇస్తున్న గోపాడి సురేందర్ రావు, బోయినపల్లి స్థానానికి జోగు రవీందర్, ఇల్లంతకుంట స్థానానికి పల్లె తిరుపతి రెడ్డి, బొంపల్లి రాఘవరెడ్డి, చందుర్తి స్థానానికి బి సురేందర్‌రావు, వేములవాడ రూరల్ స్థానానికి జక్కుల తిరుపతి, ఆకుల దేవరాజ్, ఆశీల చంద్రశేఖర్ చందుర్తి స్థానానికి అల్లాడి రమేష్ , ఎల్లారెడ్డిపేట స్థానానికి వరుస కృష్ణహరి, కొనేటి పోషయ్య తదితరులు నామినేషన్‌లను ఎన్నికల అధికారి మమతకు అందించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మద్దతు ఇస్తున్న అభ్యర్థులతో బైక్‌లపై సెస్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చారు. అలాగే తంగళపల్లి మండలం నుంచి పోటీ చేస్తున్న దుబ్బాక రమేష్ తన తండ్రి మల్లయ్యను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయిస్తున్నారు. తన మద్దతు దారులతో పెద్ద సంఖ్యలో తరలి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. చివరి రోజైన గురువారం నామినేషన్‌లు దాఖలు చేయనున్నారు. ఆయా పార్టీలు మద్దతు ఇస్తున్న అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్‌లు దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. నామినేషన్‌లు స్వీకరించడం అయిపోయిన తరువాత 16న పరిశీలన ఉంటుంది. 17న నామినేషన్‌ల ఉపసంహరణ, పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రకటన, గుర్తులను కేటాయించనున్నారు. బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తున్న మాజీ సెస్ ఛైర్మన్ చిక్కాల రామరావు నామినేషన్ దాఖలు చేశారు. చిక్కాల ఛైర్మన్ రేస్‌లో కూడ ఉన్నాడు. బిఎస్పీ నుంచి అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు.







## ఓటరు దరఖాస్తుల డిజిటలైట్ వెంటనే పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ఓటరు దరఖాస్తుల డిజిలైజేషన్ ప్రకియా వేంటనే పూర్తి చేయాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. బుధవారం ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి వీడియో కాన్పురెన్స్ ద్వారా సిరిసిల్ల సమీకృత కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ హజర్యయరు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని కలెక్టరేట్‌లను అదేశించారు. ప్రతి జిల్లాలో నూతన ఓటరు నమోదు, ఓటర్ల జాబిత సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను డిసెంబర్ 26లోపు పరిశీలించి డిస్పోజ్ చేయాలని అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 సంవత్సరాల నిండిన ఓటర్లు సంఖ్య 6149 ఉందని క్షేత్ర స్థాయిలో సదరు వివరాలు మరోసారి ధృవీకరించాలని తెలిపారు. ఈ వీడియో కాన్పురెన్స్‌లో అర్‌డివో శ్రీనివాస్ రావు, పవన్ కుమార్, ఉప తహాశీల్దార్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరిని ఓటరుగా నమోదు చేయాలి

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరిని ఓటరుగా నమోదు చేపించాలని అన్నారు. డిసెంబర్ 15 లోగా కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్ నియోజక వర్గాలకు సంబంధించిన ఫారం-06 దరఖాస్తులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలకు కలెక్టర్ ఆదేశించారు. ఫారం-7, 8లను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. డేట్ఆఫ్‌బర్త్‌లో తప్పులు, డబుల్ ఎంట్రీ లేకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జివి. శ్యాం ప్రసాద్‌లాల్, జడ్పీ సిఈఓ ప్రియాంక, ఆర్డీఓలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యంలో యజ్ఞశ్రీ కి ప్రదమ మహుమతి

నృత్య కళను ధైవంగా భావిస్తున్న చిన్నారి

**వేలేర్, ప్రభాతవార్త:**

నృత్య కళను ధైవంగా భావిస్తూ తన వయస్సుకు మించిన కళను ఆమె సొంతం చేసుకుని సమాజంలో గుర్తింపును సాదిస్తూ తల్లిదండ్రులకు గౌరవాన్ని పెంచడంను చూస్తుంటే చిన్నారి ఆళ్ళ యజ్ఞశ్రీ చేసే నృత్యకళను మెచ్చుకుని తీరాల్సిందే అంటున్నారు నగర వాపులు. నృత్య కళ కోవిధులు చిన్న పాటి ఉధ్యోగం చేస్తూ తన భాధ్యతలతో పాటు కుటంబ భారం మోస్తూ తన తల్లి కృషి ప్రోత్సాహంతో ఏకంగా జాతీయ స్థాయిలో ప్రధమ స్థానం దక్కించుకుని కళామ తల్లి రుణం తీర్చుకోడానకి ప్రయత్నం చేసింది. అమ్మాయికి సంబందించిన వివారల్లోకి వెళ్లితే ఆళ్ళ యజ్ఞశ్రీ హన్మకొండ ప్రాంతానికి చెందిన అళ్ళ రమాదేవి లక్ష్మణరావు పుత్రిక సెయింట్ పీటర్ స్కూల్లో 8వ తరగతి చదువుతోంది. ఆ చిన్నారి సద్గురు శివానంద కళాక్షేత్రం ప్రముఖ నృత్యులు ఆచార్యులు సధీర్ రావు శిశ్యరికంలో శిక్షణ పొందుతున్న యజ్ఞశ్రీ





జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో పలు బహుమతులు సాధించి గుంటూరులో జరిగిన పోటీలో జాతీయ స్థాయి ద్వితీయ బహుమతి, శ్రీశైలంలో జరిగిన నృత్య పోటీలో ప్రధమ స్థాయి బహుమతి సాదించి కళాకారులకు పుట్టినిల్లు అయిన వరంగల్ జిల్లాకు మరింత వన్నె తెచ్చిందనడంలో సందేహం లేదు. చిన్నారి యజ్ఞశ్రీ భవిష్యత్తులో మరెన్నో బహుమతులు సాధించాలని, ఉన్నత శిఖరాలు అదిరోహించాలని నృత్య ప్రియులు అభిమానులు శుభాకాంక్షలు తెలియ జేశారు.

## బ్రిడ్జి నిర్మాణపనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ శశాంక**

**గార్ల, డిసెంబర్14 ప్రభాతవార్త:**

ఓవర్ బ్రిడ్జినిర్మాణ పనులను వేగవంతం చేస్తు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మండల పరిధి బుద్దారం వద్ద రైల్వే క్రాసింగ్‌పై నిర్మిస్తున్న ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ పనులను బుధవారం కలెక్టర్ స oదర్శించి పనులను, పూరర్తి అయిన పిల్లర్ల వర్కును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సుమారు 80కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరిగిందని, 25శాతం పనులు కాగా 6కోట్లుఖర్చు చేయడం జరిగిందన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులను మ్యాప్ ద్వారా పరిశీలిస్తు అప్రోచ్ రోడ్లకు 30కోట్లు, మిగితా 50కోట్లు భూసర్వేతో పాటు బ్రిడ్జి నిర్మాణ పనులకు వెచ్చించనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. స్లాబ్ పనులు త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకరావాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్అండ్‌బి అధికారులు తానేశ్వర్, డిప్యూటి ఇంజనీరింగ్ అధికారి రాజేందర్, ఎంపిపి మూడు శివాజీచౌహన్, సర్పంచ్ భూక్య కమిలి, తహశీల్దార్ ఈ. రాము, ఎంపిడిఓ రవీందర్, మండల ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# కాళేశ్వరం లింక్-2 భూనిర్వాసితుల నష్ట పరిహారంలో తేడాలు

## భూ నిర్వాసితులందరికి సమన్యాయం చేయాలి

పెగడపల్లి - ప్రభాతవార్త :



కాళేశ్వరం లింక్-2లో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారంలో తేడాలతో రైతుల నష్ట పోతున్నారని భూ నిర్వాసితులందరికి సమ న్యాయం చేయాలని రైతులతో కలిసి జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ బుధవారం ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెగడపల్లి మండలంలోని దేవికొండ గ్రామంలో భూనిర్వాసితులకు ఎకరానికి రూ.7.20 లక్షలు చెల్లించారని, ఇతర గ్రామాల రైతులకు రూ 12.30 లక్షలు అందించారని అన్నారు. కొండ పోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టులలో భూమి కోల్పోయిన రైతులకు ఎకరానికి రూ.15 లక్షల నుండి 20 లక్షలు నష్ట పరిహారం అందించా రన్నారు. నష్ట పరిహారంలో తార తమ్యాలతో భూములు కోల్పోయిన రైతులు తీవ్రంగా నష్ట పోతునా రన్నారు. భూ నిర్వసితులందరికి సమ న్యాయం చేయాలని లేనిచో రైతులతో పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు తెలుపు తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్, భూనిర్వాసితుల రైతులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

### కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేఖ విధానాలకు నిరసనగా సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. హైదరబాద్ మాదాపూర్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన సునీల్ కార్యాలయంపై మందస్తు సమాచారం ఇవ్వకుండా పోలీసులు దాడి చేసి కార్యాలయంకు సంభదించిన ల్యాప్ టాప్‌ను తీసుకెళ్లి సీజ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, సీనియర్ నాయకులు గజ్జెల స్వామి, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, నాయకులు చాట్ల విజయ భాస్కర్, సురకంటి సత్తిరెడ్డి, చాట్ల ప్రశాంత్, ఆరికట్ల సంజీవ్, వద్లూరి ప్రవీణ్, తడగొండ తిరుపతి, శ్రీరామ్ అంజయ్య, లింగంపెల్లి సత్యం, లింగన్న తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మన ఊరు మన బడి ద్వారా చేపట్టిన తెలంగాణ క్రీడా ప్రాంగాణాల పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్ సిబ్బందికి ఆదేశించారు. కార్యదర్శులు, ఉపాధి హమీ సిబ్బందితో మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై చర్చించారు. బుధవారం ఎంపివో మహేంధర్ నర్సింహునిపేట, రాజారాంపల్లి, కీచులాట పల్లి, ఎల్లాపూర్, రాంబధ్రునిపల్లి, ఏదుమోటలపల్లి గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, కంపోస్ట్ షెడ్, క్రీడా ప్రాంగాణాల పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎపిఓ వేణు, సర్పంచ్‌లు నెరువట్ల బాబు స్వామి, సాయిని సత్తెమ్మ, రాచకొండ స్వప్న, ముద్దం అంజమ్మ, కోరుకంటి రాజేశ్వర్ రావు, ఇస్లావత్ రవినాయక్, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఉపాధి హమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వీర్నపల్లి, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన వీర్నపల్లి మండలం రంగంపేట శివారులో బుధవారం చోటు చేసుకుంది. ఘటనతో బావు సింగ్ నాయక్ తండాలో విషాదం నెలకొంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బావుసింగ్ నాయక్‌తండాకు చెందిన బానో తు శ్రీనివాస్(37) ట్రాక్టర్ నడు పుతూ జీవనోపాధి పొందుతున్నాడు. బుధవారం ఇసుకను తెచ్చేందుకు గర్జనపల్లికి వెళ్లాడు. లోడుతో వస్తున్న క్రమంలో రంగంపేట శివారులో ట్రాక్టర్ మట్టి కుప్పను ఎక్కి బోల్తా కొట్టింది. ఇసుకతో ఉన్న ట్రాలీ శ్రీనివాస్‌పై నుంచి వెళ్లింది. ట్రాలీలో ఉన్న ట్రాక్టర్ యజమాని సంతోష్‌కు బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనంలో ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. శ్రీను పరిస్తితి విషమించడంతో కామారెడ్డి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రాజిరెడ్డి పేర్కొన్నారు.

## అక్రమ లేఅవుట్ల తొలగింపు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఏసుకొని గుట్ట ప్రాంలోని సర్వే నెంబర్ 1297లో సుమారు 4ఎకరాల్లో అక్రమంగా లేఅవుట్ చేయగా వాటిని తొలగించినట్లు మున్సిపల్ కమీషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేని లే-అవుట్లలోని ప్లాట్లను విక్రయించకూడదని, కొనుగోలు చేయకూడదన్నారు. అక్రమ లేఅవుట్లలో అనుమతి ఇవ్వబడవని, పురపాలక సంఘం వారిచే ఎటువంటి మౌళిక వసతులకు సంబంధించిన అభివృద్ధి పనులు చేయబడవన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వీబీ శ్రీనివాస్‌రావు, టీపీఎస్ ఆర్. రమ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిచ్చికుక్క స్వైర విహారం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండలం రంగం పేటలో పిచ్చి కుక్క స్వైర విహారం బుధ వారం కలకలం రేపింది. ఆరు బయట కట్టి ఉంచిన పాడి గేదెలపై దాడి చేసింది. ఘటనలో 30 మూగ జీవాలు గాయాల పాలయ్యాయి. స్థానికులు శునకాల బెడద తగ్గించాలని కోరుతున్నారు. గాయపడ్డ పాడి గేదెలకు గోపాల మిత్ర ప్రవీణ్ టీకాలను పంపిణీ చేశారు.

## కడుపు నొప్పి బాధ భరించలేక వివాహిత ఆత్మహత్య

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణానికి చెందిన ఆడువాల సునీత (46) అనే వివాహిత మహిళ కడుపు నొప్పి బాధ భరించలేక విషం తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... జమ్మికుంట పట్టణానికి చెందిన సునీత కూలీ పని చేస్తూ జీవనోపాధి పొందతుందని ఈ క్రమంలో ఆమెకు విపరీతమైన కడుపునొప్పి రావడంతో హస్పటల్‌కి వెళ్ళలేని పరిస్థితి ఆర్థిక సమస్యలతో విషం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలి చిన్న కుమారుడు సాయి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మికుంట సిఐ కె. రామచందర్ రావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు బిజెపి ప్రజా సంగ్రామ యాత్ర బహిరంగా సభ

### ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించిన బిజెపి శ్రేణులు.. సభకు అన్ని ఏర్పాట్లు చేశాము

### బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

కరీంనగర్,ప్రభాతవార్త:



5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు బహిరంగా సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం కరీంనగర్ పట్టణంలో ఇంటింటికి వెళ్లి బహిరంగా సభకు తరలి రావాలని విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేడు (గురువారం) కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగా సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర నేడు (ఈ నెల 15న) ముగుస్తుండడంతో బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.కుటుంబ పాలన చేతిలో బంధి అయిన తెలంగాణ ప్రజల విముక్తి కోసం బిజెపి న్యాయ పోరాటం చేస్తుందన్నారు.బండి సంజయ్ పాదయాత్రతో కేసిఆర్ ప్రభుత్వం పునాదులు కదులుతున్నాయని అన్నారు.తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి అవతరించిందని,ప్రజలు వారి భవిష్యత్తు కోసం బిజెపిపై భరోసా పెట్టుకున్నరని తెలిపారు.5వ విడత ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.ఈ ప్రచారంలో బిజెపి నాయకులు శ్రీనివాస్,కాసర్ల ఆనంద్,బాల్బీర్ సింగ్,జ్యోతి,సాయి,నవీన్,తదదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును శుభ్రపరచండి

### - సామాజిక కార్యకర్త పూదరి శివ కుమార్ గౌడ్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో ప్రతి మంగళవారం అంగడి సంత జరుగుతుందని మరుసటి రోజున ఎక్కడి చెత్తాచెదారం అక్కడే ఉండడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకుడు సామాజిక కార్యకర్త పూదరి శివ కుమార్ గౌడ్ తెలిపారు. పాఠశాలకు వెళ్ళే రహదారి కావడంతో స్కూల్ పిల్లల తల్లిదండ్రులకు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోజు పారిశుద్ధ్య కార్మికులు ఉదయం నాలుగు గంటలకే డ్యూటీలో ఉంటారు కానీ ఉదయం పది గంటల నుండి పదకొండు గంటల వరకు శివాలయం పరిధిలోని పారిశుద్ధ్య పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. కావున వెంటనే స్పందించి ప్రతి బుధవారం ఉదయం ఏడు గంటల వరకు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.



కోరుట్ల వార్త

# వేడుకలను ఘనంగా నిర్వహణకు కృషి చేయాలి-ఎస్ఓటూ జీయం



రామగిరి, డిసెంబర్14, ప్రభాతవార్త

సింగరేణి సంస్థ అవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడంకు యజమాన్యం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నదని దీని నిర్వహణకు గుర్తింపు సంఘం కృషి చేయాలని ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి బుధవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ జీయం కార్యలయంలో గుర్తింపు సంఘం నాయకులతో ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి సమావేశంను నిర్వహించారు. ఈ సంమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్జీ3,ఏపిఎల ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినం 23న పుస్కరించుకొని వేడుకలను రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించడంకు అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో భాగంగా 20న పర్యావరణ హితంగా ఉండే వివిధ క్వార్టర్లను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా 21న మధ్యహ్నాం ముగ్గుల పోటీలను కమూనిటీహాల్‌లో, 22న ఉదయం వెల్‌బేబీ షో స్థానిక డిస్పెన్సరీలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొంది వారికి 23న సింగరేణి ఆవిర్భావ దినం పురస్కరించుకొని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించే వేడుకల్లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతందన్నారు. ఈ సింగరేణి ఆవిర్భావ దినం వేడుకలను విజయ వంతం చేయడంకు గుర్తింపు సంఘం నాయకులందరూ కృషి చేయాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యను కోరారు. ఈ కార్యక్రమంలో జీఎం కమీటి సభ్యులు పర్స బక్కయ్య, దేవ శ్రీనివాస్, ఈసంపల్లి రమేష్, రెసిడెన్షియల్ కమీటి సభ్యులు బత్తుల రమేష్, కేశవ రావు, అల్లం తిరుపతి, బొడ్డు వినయ్ కుమార్, ఐఈడి డిజీయం చంద్రశేఖర్, డివైపిఎం కావూరి మారుతి, డి. నాడేశ్వర్‌రావు, తదిత రులున్నారు.

## కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం

వెల్గటూర్,ప్రభాతవార్త :



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారు రూం కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయంపై మంగళవారం పోలీసులు చేసిన దాడులకు నిరసనగా టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం వెల్గటూర్ మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేస్తూ, ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ మెరుగు మురళిగౌడ్,మహిళా అధ్యక్షురాలు అనుమాల మంజూల, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంద్ర శ్రీకాంత్‌రావు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుదరి రమేష్,సందీప్‌రెడ్డి, కుమారస్వామి,గోళ్ల తిరుపతి,బందెల ఉదయ్‌గౌడ్, పొలాజి శ్రీనివాస్,గంగుల రవి,గుమ్ముల వెంకటేష్,గాజుల విజయ్, చంద్రమౌళి,గెల్లు శ్రీనివాస్,సోమిశెట్టి రమేష్,కొత్త హరిష్,బోడకుంట రాజయ్య, దావుల శశి,నల్ల తిరుపతి,మన్నె జితేంధర్,వినెంక శ్రీనివాస్, కుశనపల్లి దుర్గయ్య,బిసవేని హరీష్,గంగాధరి, తిరుపతి, రవి,అలిమ్, మల్లేష్, ఇంజపూరి రాకేష్,నరేష్, పాల్గొన్నారు.

## సీయం దిష్టిబొమ్మ దగ్ధం

కోరుట్ల, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయం మీద జరిగిన దాడికి నిరసనగా టీపీసీసీ పిలుపు మేరకు కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుల పిలుపు మేరకు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు చేసే వ్యూహా వల్ల తెరాస పార్టీ అధికారం కోల్పోతుందనే భయంతో ఆయన కార్యాలయంపై పోలీసులతో ముఖ్యమంత్రి కేసీఆర్ దాడి చేపించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నయీం శ్రీరాముల అమరేందర్, మ్యాకల నర్సయ్య, భాజన్న, లక్ష్మణ్, భాస్కర్, అశోక్, శ్రావణ్, ఆయూబ్, నజ్జు, గంగాధర్, నసీర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



టిపిసిసి, డిసిసి ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరసన తెలిపి దిష్టిబొమ్మ దగ్ధం చేసే క్రమంలో పోలీసులు తమను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ కేసిఆర్ ప్రతిపక్షం అనేది లేకుండా చేయడమే ఉద్ధేశ్యంగా నిన్న కాంగ్రెస్ పార్టీ వారియర్ కార్యాలయాన్ని పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా వచ్చి సీజ్ చేయడం ప్రభుత్వం యొక్క నిరంకుశ పాలనకు నిదర్శనమని, మొన్న పార్లమెంట్‌లో రేవంత్‌రెడ్డి హిందీలో మాట్లాడడాన్ని తప్పు బడుతూ నిర్మలా సీతారామన్ అవహేళనగా మాట్లాడడం తెలుగు రాష్ట్ర ప్రజలను అవమానించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ఈ రెండు పార్టీలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడడం దుర్మార్గమని అన్నారు. ఇకనైనా కేసిఆర్ తన మానిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా వేదికగా గుర్తు చేస్తే అదేదో తప్పుగా అన్నట్లు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరెల్లి రమేష్, మంకు ఐలయ్య, మేకల సురేష్, మదన్‌రావు, మర్రి వీరారెడ్డి, గడ్డి శ్రీనివాస్, వేముల సుధాకర్ రెడ్డి, అన్నారపు సాయి, భోగం సాయిరామ్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుండారపు సాయికుమార్, మారపల్లి రాము, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ తగ్గుముఖం పట్టిన పత్తి ధరలు

### - గరిష్ట పత్తి ధర రూ. 8150

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఈ సీజన్‌లో పత్తి ధరలు పెరిగినట్టే పెరిగి మళ్ళీ తగ్గుముఖం పట్టాయి. సీజన్ ప్రారంభం నుండి ధరలు ఆశాజనకంగా ఉండగా రైతులు ఆనందంలో ఉన్నారు. కానీ ఆనందం ఎన్నో రోజులు నిలువలేదు. పత్తి ధరలు ఇంకా పెరుగుతాయని రైతులు ఊహించగా కొద్దిపాటి తేడాతో పత్తి ధరలు కొన్ని రోజులు నిలకడగా కొనసాగుతూ కొన్ని రోజులు పెరుగుతూ మరికొన్ని రోజులు తగ్గుముఖం పడుతున్నాయి. పత్తి ధరలు రైతులను అయోమయానికి గురి చేస్తున్నాయి. ధరలు పెరుగుతాయా తగ్గుతాయా అనే సందిగ్ధంలో రైతుల కొట్టామిట్టాడుతున్నారు. బుధవారం జమ్మికుంట మార్కెట్‌లో పత్తి గరిష్ట ధర రూ. 8150 పలికింది. మార్కెట్ యార్డుకు 76 వాహనాలలో రైతులు 868 క్వింటాళ్ళ విడిపత్తిని 18 మంది రైతులు 28 క్వింటాళ్ళ గోన సంచుల్లో పత్తిని విక్రయానికి తీసుకువచ్చారు. పత్తి వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా గరిష్ట ధర 8150 కనిష్ట ధర రూ. 6000 చెల్లించి పత్తిని కొనుగోలు చేశారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చే అధిక ధరలు పొందాలని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ రైతులకు సూచించారు.

## గోల్డ్‌మెడల్ విజేతకు అభినందనలు తెలిపిన ప్రిన్స్‌పాల్

రామగిరి, డిసెంబర్14, ప్రభాతవార్త



ఇండియన్ కబడ్డీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని దుర్గప్రసాద్‌ను మంథని జేఎన్‌టీయూ ప్రిన్స్‌పాల్ విష్ణువర్థన్ రెడ్డి బుధవారం అభినందించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థిని బోడ దుర్గప్రసాద్ గత 9నుంచి మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున పాల్గొన్నారు. ఈ క్రమంలో ఫైనల్ చేరుకున్న రాష్ట్ర జట్టు హర్యానాతో తలపడి విజేతగా నిలిచింది. ఈ క్రమంలో గోల్డ్‌మెడల్ సాధించిన కళాశాలలోని విద్యార్థిని బోడ దుర్గప్రసాద్ బుధవారం కాళాశాలకు రావడంతో విద్యార్థిన్ని ప్రిన్స్‌పాల్ విష్ణువర్థన్ రెడ్డితో పాటు కళాశాల యజమాన్యం అభినందించారు. ఈసందర్బంగా మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడాల్లో విద్యార్థులు ప్రతిభకనబరుస్తూ దుర్గాప్రసాద్‌లా మెడల్స్‌ను సాధించాలని ఆంకాక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సూపర్‌డెంట్ రవికుమార్, ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్టారెడ్డి, అసిస్టెంట్ పీడీ ఓదేలు తదితరులున్నారు.

## బీఆర్‌ఎస్ పార్టీగా పేరు మార్చి వేడుకలు

గోదావరిఖని, డిసెంబర్14, ప్రభాతవార్త




రామగుండం మున్సిపల్ కార్పోరేషన్‌లోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యయలంను బీఆర్‌ఎస్ పార్టీ కార్యలయంగా పేరు మార్చి బుధవారం సంబురాలను నిర్వహించారు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు. వివరాల్లోకి వేళ్ళితే టీఆర్‌ఎస్ పార్టీ జాతీయ పార్టీగా అవతరించి ఢీల్లీలో బీఆర్‌ఎస్ పార్టీ నూతన కార్యలయంను ప్రారంభించారు. ఈ సందర్బంగా పెద్దపల్లి జిల్లాలోని రామగుండం మున్సిపల్ కార్పోరేషన్‌లో గల టీఆర్‌ఎస్ పార్టీ కార్యలయంను స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాలతో బీఆర్‌ఎస్ పార్టీ కార్యలయంగా పేరు మార్చి నూతన బోర్డును ఏర్పాటు చేశారు. అనంతరం నాయకులు స్వీట్లను పంపిణీ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన అధికార ప్రతినిధి మోహిద్ సన్నీ, ఎస్సిఎస్టి మానిటరింగ్ కమీటి సభ్యులు యాసర్ల రాజ్ కుమార్, జనగామ చంద్రయ్య, కాసాని మహేష్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## బిఎస్పీలో చేరిక

కోదాడ టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన 27వ వార్డు కాంగ్రెస్ నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఇంచార్జి చింతల రమేష్ బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి, రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. ఈ సందర్బంగా పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలో చేరికలు జరుగుతున్నాయని, పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి అమోఘమన్నారు. బిఎస్పీలో అందరికీ ఆత్మగౌరవ ం దక్కుతుందన్నారు. బీసీలకు రిజర్వేషన్‌ల పెంపుకై, బిసి కుల జనగణన కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బిఎస్పీ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో సాలె రామారావు, వెంపటి నాగమణి, రేష్మ పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయాలి

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పట్టణంలో చేపడుతున్న మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జగిత్యాల పట్టణ 13,31 వార్డులలో జరుగుతున్న మిషన్ భగీరథ ఇంటర్ కనెక్షన్, హౌజ్ సర్వీస్ కనెక్షన్ పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మిషన్ భగీరథ పనులు తీవ్రంగా ఆలస్యంగా జరుగుతున్నాయని కొన్ని వార్డులలో పూర్తయినప్పటికి కొన్ని వార్డులలో ఇంకా పూర్తిగా లేదని మధ్యలోనే పనులు చేసి నిలిపివేశారని, త్వరగా అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేసి పట్టణంలో ప్రతి వార్డులో మిషన్ భగీరథ ద్వారా పైపులైన్లు వేసి గృహాలకు నీరు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యాక్షులు దుమాల రాజ్‌కుమార్, 13 వార్డు నాయకులు కమల్, పెరోజ్, మొయిజ్, అజ్గర్, అజీజ్ భాయ్, అఖిల్ భాయ్, కుతుబ్, ఏను గందుల మోహన్, దుమాల చంద్రం, రాజాం, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.



# జనసేన బలోపేతమే లక్ష్యం కావాలి

## ప్రజలకు పవన్ కళ్యాణ్ ఆలోచనలను చేరువ చేయాలి

## జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జనార్ధన్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమాన్ని ఆశించి పార్టీ పెట్టాడని పవన్ ఆలోచనలను ప్రజలకు వివరిస్తూ జనసేనను ప్రజలకు చేరువ చేయాలని జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ జనార్ధన్ పిలుపునిచ్చారు. బుధవారం జనసేన ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన అనంతరం జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఆ దిశలో ప్రతి కార్యకర్త ముందుకు సాగేలా దిశానిర్ధేశం చేశామన్నారు. జగిత్యాల నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కమిటీలను నియమించి అన్ని వర్గాల ప్రజలకు ప్రాతినిధ్యం కల్పిస్తామని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని సమస్యలపై ప్రజల పక్షాన పోరాటం చేస్తామని జనార్ధన్ చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న తెలంగాణ జనసేన ఇంచార్జీ నేమురి శంకర్‌గౌడ్‌తో కలిసి రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి తమవంతు కృషి, సహకారం అందిస్తామని జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు గొడిసెల బాలుగౌడ్, బొల్లి రాము, బొల్లి లక్ష్మణ్, దరూరి వంశీ, కిరణ్‌సింగ్, మల్లికార్జున్, శివకుమార్, శ్రీధర్, శనిగరపు రాకేష్, గౌతమ్, దరి, సలీం, షారుఖ్, బాలే రాజు, బాలే నరేష్, తో పాటు పలువురు ఉన్నారు.

# డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు ధరఖాస్తులు ఆహ్వానం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కంటి వెలుగు పథకంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా 5 నెలలు పనిచేయుటకు గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుండి ఏదేని డిగ్రీలో ఉత్తీర్ణులై కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా (డిసిఏ/పిడిడిసిఏ) అర్హత కలిగిన అభ్యర్ధుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నవి. ధరఖాస్తు ఫారం, ఇతర నోటిఫికేషన్ వివరాలకై జగిత్యాల జిల్లా అధికారిక సంబంధిత వెబ్‌సైట్ నుండి పొందగలరు. పూర్తి చేసిన ధరఖాస్తు ఫారంనకు స్వయం ధృవీకృత సర్టిఫికేట్ కాపీలను జతచేస్తూ 2022 డిసెంబర్ 15 తారీఖు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటలలోపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, జగిత్యాల (సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, రూమ్ నెంబర్ 226)లో స్వయంగా దాఖాలు పరుచగలరు.

# పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టిసారించాలి

## అదనపు కలెక్టర్ మంద మకరంద్

*ధర్మపురి,ప్రభాతవార్త :*



పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టిసారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ అన్నారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో సానిటేషన్ పనులను బుధ వారం ఆయన పరిశీలించారు. వీధులన్నీ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# దొంగ మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని దొంగ మల్లన్న స్వామిని బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి దర్శించుకున్నారు. ప్రజలందరినీ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నింపి



తన చల్లని చూపులను ప్రజలందరి మీద ఉంచాలని దొంగ మల్లన్న స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తమవంతు ఎత్తు బంగారాన్ని (బెల్లము) పంచిపెట్టిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి, సర్పంచులు రేవెల్ల సత్యనారాయణ గౌడ్, చిర్ర గంగాధర్, సరసాని తిరుపతిరెడ్డి, రాజలక్ష్మి, ఎంపిటిసి లంబ ధనవ్వలక్ష్మణ్, సీనియర్ నాయకులు తాండ్ర సురేంధర్, భీమ సంతోష్, నేరెళ్ల రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు రాపల్లె గంగన్న, భాస్కర్, నేరెల్ల మహేష్, నరేష్, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం

*వెల్గటూర్,ప్రభాతవార్త :*



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారు రూం కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయంపై మంగళవారం పోలీసులు చేసిన దాడులకు నిరసనగా టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం వెల్గటూర్ మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేస్తూ, ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ మెరుగు మురళిగౌడ్, మహిళా అధ్యక్షురాలు అనుమాల మంజూల, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గండ్ర శ్రీకాంత్‌రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుదరి రమేష్, సందీప్‌రెడ్డి, కుమారస్వామి, గోళ్ల తిరుపతి, బందెల ఉదయ్‌గౌడ్, పొలాజి శ్రీనివాస్, గంగుల రవి, గుమ్ముల వెంకటేష్, గాజుల విజయ్, చంద్రమౌళి, గెల్లు శ్రీనివాస్, సోమిశెట్టి రమేష్, కొత్త హరిష్, బోడకుంట రాజయ్య, దావుల శశి, నల్ల తిరుపతి, మన్నె జితేంధర్, వినెంక శ్రీనివాస్, కుశనపల్లి దుర్గయ్య, బిసవేని హరీష్, గంగాధరి, తిరుపతి, రవి, అలిమ్, మల్లేష్, ఇంజపూరి రాకేష్, నరేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ముత్తయ్య వార్ సంఘ నాయకులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ గాంధీ నగర్‌కి చెందిన మిత అయ్యాల్ గార్ సంక్షేమ సంఘ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మిత్‌అయ్యాల్ గార్ సంక్షేమ సంఘానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, సంఘ భవనానికి 5 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తక్షణమే స్పందించి సంఘ భవనానికి నిధులు మంజూరుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు మిత్ర అయ్యాల్ గార్ సంక్షేమ సంఘ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# జగిత్యాలలో జాతీయ ఆరోగ్య మిషన్‌లో ఉద్యోగ అవకాశాలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎమ్)లో భాగంగా అసంక్రమిత వ్యాధుల (ఎన్‌సిడి) పథకం క్రింద ఒప్పంద ప్రాతిపదికన ఫీజియోథెరఫిస్ట్ పోస్ట్ భర్తీ కొరకు అర్హులైన (ఫిజియోథెరఫీలో బ్యాచులర్ డిగ్రీ అర్హత కలిగిన) అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. ధరఖాస్తు ఫారం, ఇతర నోటిఫికేషన్ వివరాలు జగిత్యాల జిల్లా అధికారిక సంబంధిత వెబ్‌సైట్ నుండి పొందగలరు. పూర్తి చేసిన ధరఖాస్తు ఫారంనకు స్వయం ధృవీకృత సర్టిఫికేట్ కాపీలను జతచేస్తూ 2022 డిసెంబర్ 15 తారీఖు ఉదయం 10.30 గంటల నుండి డిసెంబర్ 21 వరకు సాయంత్రం 5.00 గంటలలోపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, జగిత్యాల (సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, రూమ్‌నెంబర్ 226) కార్యాలయంలో స్వయంగా దాఖాలు పరుచగలరు, గడువు తేది, తదుపరి ఎలాంటి సర్టిఫికేట్లు స్వీకరించబడవు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్దం

*ధర్మపురి,ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ అధికార వ్యూహ కర్త సునీల్ ఆఫీసుపై పోలీసులు దాడిచేసి కంప్యూటర్లు సీజ్ చేయడాన్ని నిరసిస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధ వారం ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎత్తిచూపెడితే ప్రభుత్వం దౌర్జన్యానికి పాల్పడుతుందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తే సైబర్ క్రైమ్ పోలీసుల ద్వారా దాడిచేసి సీడీలు, కంప్యూటర్లను సీజ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఇలాంటి దౌర్జన్యాలకు ఎప్పుడూ పాల్పడలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, సింహరాజు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసుల ముందస్తు అరెస్టు

చిగురుమామిడి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన రోజుకో డ్రెస్ మార్చినట్టుగా పార్టీల పేర్లను మారుస్తూ, తన ఇష్టాను సారంగా అధికారం చెలా యిస్తూ నిన్న మంగళవారం రోజున హైదారాబద్‌లోని మాదాపూర్‌లో పోలీస్ యంత్రాంగంతో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడి యా వార్ రూమ్ ఆఫీస్‌పై ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా సోదాలు చేయించి, దాడి చేయిం చారని, ఇందుకు నిరసనగా మండల కేంద్రంలో బుధవారం రోజున ధర్నా, రాస్తారోకో చేసే క్రమంలో ముందస్తుగా సుందరగిరిలోని తన ఇంటి దగ్గర పోలీసులు అరెస్టు చేయడం బాధాకరమని పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్, ఎండీ షాబొద్దిన్, ఎన గంధుల లక్ష్మన్, నరెందర్ సింగ్, వడి యాల సంతోష్‌రెడ్డి, బోయిని వేణు, రెడ్డి యాదగిరి, జిల్లెల రమేష్‌లను కూడా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



## దేశ రాజకీయాల్లో బిఆర్ఎస్ పాత్ర కీలకం జడ్పీటీసీ లక్ష్మణ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి ప్రత్యేక తెలంగాణ సాధించిన టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా నామకరణం చేస్తూ ఢిల్లీలో పార్టీ కార్యాలయం ప్రారంభం చేసుకుని దేశ రాజకీయల్లో బిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ అన్నారు.బుధవారం జాతీయ పార్టీగా ఏర్పడ్డ సందర్భాన్ని పురస్కరించుకొని జూలపల్లి మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సీట్లను పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం జడ్పిటిసి బొద్దుల మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా విస్తరించి కేంద్రంలో అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలను ఏకం చేసే సత్తా ఒక్క కేసీఆర్‌కు ఉందన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు అందిస్తున్న తెలంగాణ రాష్ట్రం లాగా దేశంలో అన్ని రాష్ట్రాల్లో అమలు చేసే దమ్ము మోడీ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. దేశంలో బిఆర్ఎస్ పార్టీనీ విస్తరించేందుకు కేసీఆర్ ముహత్మకంగా మందుకు వెళ్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చాతల్ల కాంతయ్య, సర్పంచులు సొల్లు పద్మశామ్,బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల ప్రెసిడెంట్ జెట్టి సతీష్,పొలవేణి సతీష్, కల్లపెల్లి లింగయ్య, మల్లయ్య, కూసుమట్ల రాం గోపాల్‌రెడ్డి, రాజేశం,శ్రీనివాస్,మల్లారెడ్డి,అమరగాని శ్రీనివాస్,పిల్లి భూమయ్య, సతీష్‌లతో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన ఐసిడిఎస్ సూపర్‌వైజర్

మల్లాపూర్ - ప్రభాతవార్త :




మండలంలోని ముత్యంపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణిలకు బాలింతలకు ఆహార పోషక విలువలు కల్గిన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చుని తెలిపారు. అలాగే పుట్టిన పాపకు గంటలోపు మూర్రు పాలు పట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆమేటి శ్రీలత, దాసరి లక్ష్మిలు పాల్గొన్నారు.

## శ్రీమల్లిఖార్జున స్వామి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నియోజకవర్గ ఇంచార్జి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయంలో స్వామి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డా.జెఎన్.వెంకట్ తన సతీమణి మాజీ జడ్పిటిసి, బిజెపి నాయకురాలు జెఎన్.సునీత వెంకట్‌తో కలిసి బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సాయంగా నిధులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.



## టియుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిళ్ళ మహేందర్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



తెలంగాణ ఐక్యవేధిక ఫెడరేషన్ టియుటిఎఫ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యా యుడు మామిళ్ల మహేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలచ్చిరాం ప్రకటించాడు అధ్యక్షులుగా ఏజే సరవత్తను రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సర్వీస్ సమస్యలతో బాధపడుతున్నారని 317 వ జీవో బాధితులకు ప్రభుత్వం న్యాయం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రవీందర్,కార్యదర్శి ప్రవీణ్,సిరిసిల్ల అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి గౌడ్,ఎల్ శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కటకం నరేందర్,బండి ప్రభాకర్,కర్ణాకర్,ప్రశాంతి,విజయాలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

ధర్మపురి,ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ అధికార వ్యూహకర్త సునీల్ ఆఫీసుపై పోలీసులు దాడిచేసి కంప్యూటర్లు సీజ్ చేయడాన్ని నిరసిస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎత్తిచూపెడితే ప్రభుత్వం దౌర్జన్యానికి పాల్పడుతుందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తే సైబర్ క్రైమ్ పోలీసుల ద్వారా దాడిచేసి సీడీలు, కంప్యూటర్లను సీజ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఇలాంటి దౌర్జన్యాలకు ఎప్పుడూ పాల్పడలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, సింహరాజు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కపిల్ ఆశ్రమానికి పదివేల రూపాయల వితరణ

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల ఎస్సై దాస సుధాకర్ పెద్ద కుమారుడు దాస సహస్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం రోజున కరీంనగర్‌లోని కపిల్ బాల కుటీర్ ఆశ్రమాన్ని సందర్శించి అందులో నివసించే బాలికలతో కలిసి పుట్టిన రోజు వేడకలను జరుపుకొని ఆశ్రమంలోని బాలికలకు క్రీడా దుస్తుల కోసం 10వేల రూపాయల వితరణ చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. తమ కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను చేయడం చాలా సంతోషంగా ఉన్నదని వారు అన్నారు. ఆశ్రమ నిర్వాహకులు, బాలికలు ఎస్సై కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కపిల్ బాల కుటీర్ ఆశ్రమ అధ్యక్షులు కరుణాకర్‌రావు, ఉపాధ్యక్షులు రాజారెడ్డి, మేనేజర్ జీ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఖాదీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ఖాదీ కార్యాలయం వద్ద నూతన షాపింగ్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే, ఖాదీ కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బుధవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి కాంప్లెక్స్ నిర్మాణంతో ఖాదీ వస్త్రాలు అమ్ముడుపోయినా, పోకపోయినా కాంప్లెక్ దుకాణ సముదాయాల నుంచి వచ్చే కిరాయిలతో జీతభత్యాలను చెల్లించవచ్చుని తెలిపారు. ఖాధీ వస్త్రాలపై ఈ భవన నిర్మాణం తరువాత ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాగా ఇట్టి భవన నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టి తొందరగా పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అలాగే పాతబస్టాండ్ వద్ద ఏర్పాటు చేయనున్న జంక్షన్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, ఎంపిపి మారు సాయిరెడ్డి, మున్సిపల్ కో ఆప్సన్ సభ్యుడు మార్గం గంగాధర్, నాయకులు ఒజ్జల శ్రీనివాస్, ప్రవీణ్, గోవర్ధన్, శ్రీధర్, తోట శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులపై దాడులు

**- కాంగ్రెస్ వ్యూహకర్త ఆఫీస్‌పై దాడి ప్రజాస్వామ్యంపై దాడి**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**
**- కాంగ్రెస్ నాయకులు, పోలీసుల మధ్య తోపులాట**

*సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కార్యాలయంలో పోలీసుల దాడి ప్రశ్నించే గొంతులపై దాడులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కాంగ్రెస్ వ్యూహకర్త కార్యాలయంపై దాడిని ఖండిస్తూ పిసిసి పిలుపు మేరకు బుధవారం సిరిసిల్లలో నిరసన తెలిపారు. ఆర్డిఓ కార్యాలయం నుంచి ర్యాలీగా కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. దాడిని నిరసిస్తూ నిరసన తెలిపారు. కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ నాయకులు పోలీసుల మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులపై దాడి చేస్తుందని ఆరోపించారు. వ్యూహకర్త కార్యాల యంపై దాడి చేయడం ప్రజా స్వామ్యంపై దాడి చేసినట్టేనన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకువెళుతుంటే గెలవమని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇలాంటి దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలపై అవగాహన కల్గియుండాలి

**సహాయ కార్మిక అధికారి రఫీ**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*




కార్మిక చట్టాలపై అవగాహన కల్గియుండాలని సహాయ కార్మిక అధికారి రఫీ అన్నారు. బుధవారం జిల్లా కార్మిక సంఘం తెలంగాణ సంఘటిత రంగాల ఎంప్లాయిస్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ కార్మిక అధికారి మాట్లాడుతూ లేబర్ కార్డ్ అందరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ శ్రమ కార్డు ఇన్సూరెన్స్ పొందవచ్చని అన్నారు. చట్టాలపై కార్మిక సంఘల ద్వారా తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మాదాసు బలరాం, జిల్లా అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, ప్రధాన కార్యదర్శి దేవదాస్, పోశెట్టి, మురళి, అంజనేయిలు, భూమయ్య, ఇలాయి, అల్లె భూమేష్, దేవులపల్లి శ్రీరాములు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ తూములు కాలువలు పట్టించుకోని ఎస్సారెస్పీ అధికారులు

*ఎలిగేడు, ప్రభాతవార్త :*





కాలువల తూముల మరమ్మత్తుల కోసం లక్షలాది రూపాయలు మంజూరు చేస్తున్నామని నాయకులు ఉపన్యాసాలు ఇవ్వడం తప్ప క్షేత్రస్థాయిలో ఎస్సారెస్పీ కాలువల తూములు పగిలిపోయి అస్తవ్యస్తంగా తయారైన పాలకులు అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. చొప్పదండి నుండి కాల్వశ్రీరాంపూర్ కు నీరు అందించే డి 86 కాలువ దాని అనుబంధ కాలువలు ఏళ్ల తరబడి మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో తూములు చెడిపోయి రంధ్రాలు పడి ఎస్సారెస్పీ నీరు చివరి భూమలకు అందడం లేదని అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఎస్పీరెస్పీ కాలువ నీరు విడుదలైన కొన్ని రోజులు హడావుడి చేస్తున్న ఎస్సారెస్పీ అధికారులు పిల్ల కాలువలపై దృష్టి పెట్టకపోవడంతో నీరు వృథా పోతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎస్సారెస్పీ డైరెక్టర్ల ఎన్నికలు నిర్వహించకపోవడంతో వాటిని పట్టించుకున్న నాధుడే కరువయ్యారనే బాధలు వినబడుతున్నాయి. కాలువల తూముల మరమ్మత్తులకై పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దృష్టి పెట్టాలని లాలపల్లె మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ గుర్రం మల్లారెడ్డి కోరారు.

## తడి,పోడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనం అందించాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



తడి,పోడి హనికరమైన చెత్తను మున్సిపల్ వాహనంకు అందించాలని 14వార్డు కౌన్సిలర్ అడగట్ల మాదవి అన్నారు. బుధవారం 14వార్డులో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రోడ్లపై చెత్తను వేయరాదని, ఇంటితో సెప్టిక్ ట్యాంక్‌లను 3 సంవత్సరాల ఒకసారి క్లీనింగ్ చేసుకోవాలని అన్నారు. తడి,పోడి చెత్తను వేరు చేసే మున్సిపల్ ట్రాక్టర్ వాహనంకు అందించిన గృహిణిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు అఫీసర్ రమేష్, నాయకులు మురళి, అర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**చొప్పదండి శాసనభ్యులు సుంకె రవిశంకర్**

*ప్రభాతవార్త, గంగాధర..*



చొప్పదండి నియోజకవర్గంలో క్రిస మ్రస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని చొప్పదండి శాసనభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలో క్యాంపు కార్యాలయంలో ఆరు మండలాల పాస్టర్‌లతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయ్యాక దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణా ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోరుకుంటుందని అన్నారు. ప్రతి సంవత్సరంలాగే క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపడానికి తగిన ఏర్పాట్లు చేయాలని పాస్టర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆరు మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.





## పోలీస్ రిక్రూట్‌మెంట్ ఈవెంట్‌లో క్వాలీఫై వారికి అభినందనలు

**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

*మంథని - ప్రభాతవార్త*



మంథని నియోజకవర్గంలోని నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటానికి గాను శ్రీపాద ట్రస్టు ఆధ్వర్యంలో మన ఊరు మన కోచింగ్ సెంటర్ ద్వార శిక్షణ పొందిన అభ్యర్థులు ఎస్సై, కానిస్టేబుల్ నియామాకాల కోసం జరుగుతున్న డిఎస్‌బి కోచింగ్ ద్వార శిక్షణ పొందిన వారిలో 38మంది బాలికలు క్వాలీఫై కావటం పట్ల ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వారికి అబినందనలు తెలిపారు. అర్హత పరీక్షలో క్వాలీఫై అయిన తరువాత ఈవెంట్ కోసం డిఎస్‌బి కోచింగ్ సెంటర ద్వార ప్రతిరోజు మంథని గ్రౌండ్‌లో శిక్షణ పొందిన వారితో వారికి కోచింగ్ ఇవ్వగా నేటి వరకు మంథని నుండి 38మంది బాలికలలు అదేవిధంగా కాటారం నుండి 19మంది ఈవెంట్ స్ లో కూడ అర్హత సాధించారని ఆయనతెలిపారు. అర్హత సాధించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.

## రాష్ట్రంలో నిరుద్యోగు భృతిని వెంటనే అమలు చేయాలి

**- యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్**

*మంథని - ప్రభాతవార్త*



రాష్ట్రంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన నాటి టిఆర్ఎస్ నేటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 ఎన్నికల హామిలో ఇచ్చిన విధంగా నిరుద్యోగ భృతిని రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షుడు ఎరుకల ప్రవీణ్‌కుమార్ ఒకప్రకటనలో డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి కింద నిరుద్యోగులకు రూ.3,016 వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో హామిలు ఇచ్చి ఓట్లు వేయించుకున్న తరువాత నిరుద్యోగులను మరిచిపోవటం సరికాదన్నారు. నిరుద్యోగుల కోసం లక్ష ఉద్యోగాలు వేస్తామని చెప్పి వేయలేదన్నారు. ఎన్నికల హామిలోఇచ్చిన విధంగా నిరుద్యోగ భృతి నాలుగు సంవత్సరాల నుండి ఇవ్వాలని అందుకోసం ప్రతి నిరుద్యోగికి రూ.1,44,768 వెంటనే నిరుద్యోగ భృతి కింద చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నడుస్తున్నది విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వమని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులు, విద్యార్థులు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధిచెపుతారని ఆయన అన్నారు.

## ఘనంగా ప్రారంభమైన క్రిస్‌మస్ క్యారెల్స్

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మంథని మండలంలోని ఆరెంద, మల్లారం, శాస్త్రుల్లపల్లి గ్రామాల్లో బుధ వారం ఘనంగా క్రిస్‌మస్ క్యారెల్స్ వేడుకలను ప్రారంభించారు. మంథని లోని సియోను ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో క్రైస్తవుల ఇండ్లలోకి వెళ్లి క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆటపాటలతో క్యారెల్ స నిర్వ హించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు జన్మదిన ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సియోను ప్రార్థనా మందిరం ఫాస్టర్లు వల్లూరి ప్రభాకర్, మంథని మార్క్, ఆజ్మీరా దయారాజ్, కలువల సామెల్, మంథని నవీన్, రాజేశ్,, వంగరి కోటేశ్, సంఘం పెద్దలు అంకరి కుమార్, మంథని ప్రసాద్, అందె రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వ్యవస్థ టిఆర్ఎస్ ప్రైవేట్ ఆర్మీగా పనిచేస్తోంది

- సీబీఐ రాగానే కవిత ప్రగతిభవన్‌కు పరుగుపెడుతోంది.
- ఇందుకేనా ప్రగతి భవన్ ఉన్నది - ఆరేళ్ల బిజెపితో అంటకాగి....కాళేశ్వరంకు
- జాతీయ హోదా ఎందుకు తీసుకురాలేదు - రాజకీయ అధికార కాంక్షతోనే బీఆర్ఎస్ ఏర్పాటు
- తెలంగాణ హక్కుల సాధన కోసం ఆకాంక్షల కోసం
- జంతర్ మంతర్ వద్ద దీక్ష చేయ్ - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రైవేట్ ఆర్మీగా పనిచేస్తోందని,సీబీఐ రాగానే కవిత ప్రగతిభవన్‌కు పరుగుపెడుతోందని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు,ఆధారాలు లేకుండా సెర్చ్ వారెంట్ లేకుండా కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యాలయంపై దాడి చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.అభ్యంతరకరమైన పోస్ట్ ఏంటిది,అధికార ప్రతినిధి పార్టీ ఆలోచనలపై భిన్నాభిప్రాయం ఉంటే,వాస్తవాలకు భిన్నంగా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా కార్యాలయంపై దాడి చేయడం ఏమిటి అని ఎమ్మెల్సీ ప్రశ్నించారు.కేంద్రంలో బిజెపి ఈడీ దర్యాప్తు సంస్థలతో దాడులు చేస్తుంటే,రాష్ట్రంలో మీరు చేస్తున్నది ఎంటనీ,ప్రత్యర్థుల భావాలను అణచి పోలీసులను ప్రైవేట్ ఆర్మీ సైన్యంలా వాడుకుంటున్నారని ఎమ్మెల్సీ మండిపడ్డారు.తెలంగాణ ప్రజాస్వామ్యయుతంగా పాలన ఉంటుందని,రాజకీయాలకు అతీతంగా ఉద్యమించామన్నారు.కేవలం రాజకీయ అధికార ఆకాంక్ష కోసమే బీఆర్ఎస్ ఏర్పాటు మొన్నటి వరకు బిజెపికి మిత్ర పక్షంగా ఉందని,ఉన్న ఊరును ఎలుగ బెట్టనోడు,దేశాన్ని ఎలుగ బెడుతానన్నాడట అన్నటుగా ఉందని ఎమ్మెల్సీ ఎద్దేవా చేశారు.కేంద్రం వివక్షకు గురిచేస్తున్నదని,నిధులు కేటాయిస్తలేరని,మా హక్కులు కాలరాస్తోందని,అనడం మీ అసమర్థత కాదా అని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.ఆరేళ్లపాటు బిజెపితో మిత్రపక్షంగా ఉండి కూడా కాళేశ్వరం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించేలా కృషి చేయలేదని ఇది మీ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు.మిషన్ భగీరథను సిఎంతో ప్రారంభించారు.కేంద్రం నుండి నిధులు పొందటంలో ఎందుకు చొరవ చూపలేదదని నిలదీశారు.కెసిఆర్ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి అంచనాలు తారుమారు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి బయటకు రాకుండా ఏమి వద్దు,మీ ప్రేమ చాలు అని మోడీతో అనలేదా అని,ఉద్యమనేత కెసిఆర్,భద్రాచలంలోని ఏడు మండలాలు ఏకపక్షంగా కలిపితే ఎం చేసినవ్,ఇందుకేనా తెలంగాణ సాధించుకున్నదని ఎమ్మెల్సీ ప్రశ్నించారు.నిజమైన ప్రభుత్వం యుపిఏ ప్రభుత్వం మాత్రమేనని,ఒక్క కాలంలో 70 వేల కోట్లు మాఫీ చేస్తే నేడు ఎన్‌డీఏ రూ.10 లక్షల కోట్లు ఎన్‌పిఏ రద్దు చేసిందని ఎమ్మెల్సీ అన్నారు.4 ఏళ్లు గడిచినా రుణమాఫీ చేయలేదని,రైతుబంధు పేరిట ఉమ్మడి రాష్ట్రంలోని రాయితీలు అన్ని రద్దు చేశారని,రాష్ట్ర హక్కులను పనంగా పెట్టి నీ స్వార్థం కోసం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టావని,సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో తెలంగాణ వాటా ఎంతనో కెటిఆర్ చెప్పాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు.

**కుటుంబ ప్రయోజనాలు కాపాడటమే కెసిఆర్ లక్ష్యం...:** రాష్ట్ర హక్కులను కాపాడేందుకు సిఎం కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే రాజకీయ పక్షాలను ఏకంచేసి జంతర్‌మంతర్ వద్ద దీక్ష చెయ్యిమని,ఎన్ని పన్నాగాలు పన్నినా టిఆర్ఎస్‌కు ఎన్నికల్లో గుణపాఠం తప్పదని,పోటీల్లో ఎన్ని పార్టీలు ఉన్నా విధానాలపై పోటీ జరుగుతుందని,2014కు ముందు 10 ఏళ్ల కాంగ్రెస్ పాలన,,,బిజెపి పదేళ్ల పాలన,రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనను బేరీజు వేసుకుని ఓటర్లు తీర్పు ఇస్తారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. సమావేశంలో పిసిసి సభ్యులు గిరినాగభూషణం,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కండ్లపల్లి దుర్గయ్య,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,పులి రాము, రామ్‌చంద్రారెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండా మధు,శేఖర్, జిల్లా మత్స్యకార విభాగం అధ్యక్షుడు రజనీకాంత్,బీరం రాజేశ్,లైసెట్టి విజయ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్,పట్టణ అధ్యక్షులు నేహాల్, అసిఫ్‌పాషా, పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కరీంనగర్ జడ్జీ



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ అంజన్న ఆలయాన్ని కరీంనగర్ కోర్టు ప్రిన్సిపల్ జడ్జీ ప్రతిమ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అధికారులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదంతో పాటు ఆశీస్సులను అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కోర్టు సూపరిండెంట్ సిబ్బందితో పాటుగా మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, కొండగట్టు ఆలయ ఇన్స్పెక్టర్ జెమిని శ్రీనివాస్‌తో పాటు అశోక్‌లు పాల్గొన్నారు.

## జగిత్యాలలో జాతీయ ఆరోగ్య మిషన్‌లో ఉద్యోగ అవకాశాలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎమ్)లో భాగంగా అసంక్రమిత వ్యాధుల (ఎన్‌సిడి) పథకం క్రింద ఒప్పంద ప్రాతిపదికన ఫీజియోథెరఫిస్ట్ పోస్ట్ భర్తీ కొరకు అర్హులైన (ఫిజియోథెరఫీలో బ్యాచులర్ డిగ్రీ అర్హత కలిగిన) అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.ధరఖాస్తు ఫారం,ఇతర నోటిఫికేషన్ వివరాలు జగిత్యాల జిల్లా అధికారిక సంబంధిత వెబ్‌సైట్ నుండి పొందగలరు.పూర్తి చేసిన ధరఖాస్తు ఫారంనకు స్వయం ధృవీకృత సర్టిఫికేట్ కాపీలను జతచేస్తూ 2022 డిసెంబర్ 15 తారీఖు ఉదయం 10.30 గంటల నుండి డిసెంబర్ 21 వరకు సాయంత్రం 5.00 గంటలలోపు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి, జగిత్యాల (సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, రూమ్‌నెంబర్ 226) కార్యాలయంలో స్వయంగా దాఖాలు పరుచగలరు, గడువు తేది,తదుపరి ఎలాంటి సర్టిఫికేట్లు స్వీకరించబడవు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కంటి వెలుగు పథకంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా 5 నెలలు పనిచేయుటకు గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుండి ఏదేని డిగ్రీలో ఉత్తీర్ణులై కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా (డిసిఏ/పిడిడిసిఏ) అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నవి. ధరఖాస్తు ఫారం,ఇతర నోటిఫికేషన్ వివరాలకై జగిత్యాల జిల్లా అధికారిక సంబంధిత వెబ్‌సైట్ నుండి పొందగలరు.పూర్తి చేసిన ధరఖాస్తు ఫారంనకు స్వయం ధృవీకృత సర్టిఫికేట్ కాపీలను జతచేస్తూ 2022 డిసెంబర్ 15 తారీఖు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటలలోపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, జగిత్యాల (సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, రూమ్ నెంబర్ 226)లో స్వయంగా దాఖాలు పరుచగలరు.

# అవినీతి ప్రభుత్వాన్ని దించేవరకు అలసిపోవద్దు

- కరీంనగర్ సభకు తరలిరావాలి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం రమేష్



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** రాష్టంలో పరిపాలన సాగి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు బిజెపి కార్యకర్తలు అలసిపోవద్దని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మానకొండూరు నియోజకవర్గ ప్రభారీ ఎర్రం మహేష్ పిలుపునిచ్చారు. ఈనెల 15న కరీంనగర్ లో నిర్వహించతలపెట్టిన బహిరంగ సభను విజయవంతం కోసం మండలంలోని శక్తికేంద్రాలు, బూత్ కమిటి సభ్యులు, సీనియర్ నాయకులతో మన్నెంపల్లి గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.... రాష్ట్ర సాధనలో అమరులైన వారి ఆశయాల సాధన కోసం పేద ప్రజల సంక్షేమం కోసం జాతీయ పార్టీ సూచనల మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేస్తున్న పాదయాత్ర కు గ్రామ గ్రామాన ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు వస్తుందని తెలిపారు. కేసీఆర్, కుటుంబ సభ్యులందరూ అవినీతిలో కూరుకుపోయారని ఆరోపించారు. ప్రజలను ముందట పెట్టుకుని లిక్కర్ స్కాం నుండి తప్పించుకునేందుకు టిఆర్ఎస్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసి నియోజకవర్గంలో బిజెపి ని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని కోరారు. కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో జరగబోయే సభకు జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా హాజరవుతున్నదున పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి తాళ్ళపల్లి రాజు గౌడ్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఉపాధ్యక్షులు పార్నంది సంపత్, కిసాన్ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి గడ్డం అరుణ్, బూత్ కమిటి అధ్యక్షులు కామెర రవీందర్, కందుకూరి ఈశ్వరాచారి, మురళి, వెంకటయ్య, సుమలత, రాజు, పార్నంది రాజు, కొమురయ్య, అనిల్, తాళ్ళపల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్‌డివో వెంకట మాధవ రావు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా ఆర్‌డివో వెంకట మాధవ రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డివో వెంకట మాధవ రావు పలు సెక్షన్‌లోని రికార్డులను పరిశీలించి వారి పని విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్ ఫైళ్ళను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారుల పని విధానం మెరుగుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె. రమేష్, డిటి దిరాజ్ కుమార్, సర్వేర్ గణేష్, జూనియర్ అసిస్టెంట్ అనిల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పట్టణంలో చేపడుతున్న మిషన్ భగీరథ పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జగిత్యాల పట్టణ 13,31 వార్డులలో జరుగుతున్న మిషన్ భగీరథ ఇంటర్ కనెక్షన్,హౌజ్ సర్వీస్ కనెక్షన్ పనులను పరిశీలించి,త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మిషన్ భగీరథ పనులు తీవ్రంగా ఆలస్యంగా జరుగుతున్నాయని కొన్ని వార్డులలో పూర్తయినప్పటికి కొన్ని వార్డులలో ఇంకా పూర్తిగా లేదని మధ్యలోనే పనులు చేసి నిలిపివేశారని, త్వరగా అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేసి పట్టణంలో ప్రతి వార్డులో మిషన్ భగీరథ ద్వారా పైపులైన్లు వేసి గృహాలకు నీరు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యాక్షులు దుమాల రాజ్‌కుమార్,13 వార్డు నాయకులు కమల్, పెరోజ్, మొయిజ్, అజ్గర్, అజీజ్ భాయ్, అఖిల్ భాయ్, కుతుబ్, ఏనుగందుల మోహన్, దుమాల చంద్రం, రాజాం, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి కొప్పుల, ఎమ్మెల్యే దాసరిలకు వినతి



**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోనే అతి పురాతనమైన దేవాలయం ఓదెల శ్రీ భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డిలకు దేవాలయం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ధర్మకర్త మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...... నిత్యం వేల సంఖ్యలో భక్తులు మల్లన్నను దర్శించుకుంటారని ఇక్కడ ప్రధానంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరడంతో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి లు సానుకూలంగా స్పందించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ధర్మకర్తలు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కనికి రెడ్డి సతీష్, ఆరెల్లి మొండయ్య, దాసరి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## డబ్బుల కోసం ముగ్గురిని హత్య చేసేందుకు వ్యూహం

### - సుఫారీ గ్యాంగ్ అరెస్ట్



**కోరుట్ల, ప్రభాతవార్త:** డబ్బు కోసం అడ్డుగా ఉన్న ఇద్దరు వ్యక్తులను, వృత్తిగా అడ్డంగా వస్తున్నారనే నెపంతో మరో వ్యక్తి హత్య చేసేందుకు రూ. 14లక్షలు సుఫారీ తీసుకున్న ముఠా సభ్యులు కోరుట్ల పోలీసులకు పట్టుబడ్డారు. పట్టుబడ్డ ముఠా సభ్యులను స్థానిక పోలీసు స్టేషన్ కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు అరెస్ట్ చూపి వివరాలు వెల్లడించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన, రాయికల్‌కు చెందిన కొంత మంది వ్యక్తులను హత్య చేయుటకు కోరుట్ల మండలానికి చెందిన ఐదుగురు వ్యక్తులు పన్నిన కుట్రను భగ్నం చేశామన్నారు. పైడిమడుగు గ్రామంలో ఆర్‌ఎంపీగా వృత్తి నిర్వహిస్తున్న ధనకంటి సంపత్ అనే వ్యక్తి అతని బావమరిది రాయికల్‌లో వ్యాపారం నిర్వహిస్తున్న జగిత్యాల-కన్నాపూర్ గ్రామానికి చెందిన సంకోజి విష్ణువర్ధన్ మధ్య ఆర్థిక లావాదేవీలున్నాయి. సంపత్, విష్ణువర్ధన్ యొక్క కుటుంబ విషయాల్లో సైతం తల దూర్చుతూ ఉండేవాడు. ఈ క్రమంలో విష్ణువర్ధన్‌ను అడ్డు తొలగిస్తే ఆస్తితో పాటూ అతని కుటుంబంపై పట్టు సాధించవచ్చుని, విష్ణువర్ధన్ బావమరిది అజయ్‌లను సైతం హతమార్చాలనే దురాలోచన చేశారు. ఈ వ్యూహంలో భాగంగా సంపత్ జ్వరంతో బాధపడుతున్న విష్ణువర్ధన్‌కు కొన్ని ఓవర్‌డోస్ ఇంజక్షన్‌లు ఇచ్చి, విష్ణువర్ధన్ కుటుంబ సభ్యులతో సైతం అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని అనుమానించారు. విష్ణువర్ధన్ తన చిట్టి డబ్బులు సంపత్ దగ్గర ఉండడం, సంపత్ వద్దకు పైడిమడుగు గ్రామానికి వచ్చి వెళ్లే క్రమంలో అనతని ఎవరో వెంబడిస్తున్నట్లు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా, విచారణలో హత్యకు సంబంధించిన చేసిన ప్లాన్‌లు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. నిందితుడు సంపత్ తన బావమరిది విష్ణువర్ధన్‌తో గల ఆర్థిక లావాదేవీలు, కుటుంబ విషయాలు మనుసులో పెట్టుకొని విష్ణువర్ధన్‌తో పాటూ అజయ్‌ను, పైడిమడుగు చెందిన డాక్టర్ వృత్తికి అడ్డుగా నిలుస్తున్నాడని భావించిన మరో వ్యక్తి ఆర్‌ఎంపీ డాక్టర్ రాజేందర్‌ను హత్య చేయించి అడ్డు తొలగించుటకు నిర్ణయించుకొని తన స్నేహితుడు, మరో నిందితుడు పైడిమడుగు గ్రామానికి చెందిన శేఖర్‌లతో చర్చించి గత నెలలో ఇరువురు కలిసి గతంలో ఒక హత్యయత్నం కేసులో నిందితుడు ఆకుల అశోక్ వద్దకు వచ్చి విష్ణువర్ధన్, అజయ్, రాజేందర్‌లను హత్య చేయడానికి రూ.14లక్షలు బేరం మాట్లాడుకున్నారు. అశోక్ తన స్నేహితుడు పట్టణానికి చెందిన విత్తనాల నాగరాజును పిలిపించుకొని అశోక్, నాగరాజు, సంపత్, శేఖర్‌లు సుఫారీ గురించి వివరించి, సంపత్ మొదటగా ఆర్‌ఎంపీ రాజేందర్ హత ్య చేయుటకు రూ. 4లక్షలు, ఆ తర్వాత మరో ఇద్దరినీ హత్య చేయుటకు రూ. 10లక్షలు ఒప్పందం కుదుర్చుకొని రూ.1లక్ష అడ్వాన్స్ ఇచ్చుటకు ఒప్పుకోగా, డబ్బులు చెల్లించే విషయంలో కొంత జాప్యం జరిగింది. సుఫారీలో భాగంగా ఈ నెల 5వ తేది రాత్రి సమయంలో నిందితుడు అశోక్ పైడిమడుగుకు చెందిన నిందితుడు మేదిని శ్రీకాంత్‌ను సంప్రదించి అశోక్, శ్రీకాంత్ రాజేందర్ ఇంటి వద్దకు వెళ్లి రాజేందర్‌ను పిలిచే క్రమంలో గ్రామస్థులు రావడంతో పారిపోవడంతో ప్లాన్ విఫలమైంది. పోలీసుల విచారణ అనంతరం మండలంలోని పైడిమడుగుకు చెందిన దనకంటి సంపత్, క్యాతం శేఖర్, మేదిని శ్రీకాంత్‌లు, కోరుట్లకు చెందిన ఆకుల అశోక్, విత్తనాల నాగరాజులనే 5గురు నిందితులను అరెస్ట్ చేసి వారి నుండి 4సెల్‌ఫోన్, రెండు కార్లు, ఒక మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. కేసును చేధించి నిందితులను స్వల్ప కాలంలోనే నిందితులను అరెస్ట్ చేసి ముగ్గురు వ్యక్తులకు ప్రాణహాని కలగకుండా చట్టరీత్యా చర్యలు తీసుకున్న సీఐ రాజశేఖర్‌రాజు, ఎస్సైలు సతీష్, శ్యామ్‌రాజ్, సుధీర్‌రావు, రామచందర్‌గౌడ్, సిబ్బంది హలీం, విజయ్, సత్తయ్య, ఎల్లయ్య, శ్రీధర్, సాగర్‌లను ఎస్పీ సింధుశర్మ, మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డిలను అభినందించారు.



## అతిథులకు అందని జీతాలు

మొదటి పేజీ తరువాయి...

కాలేజీ విద్యార్థులను విజ్ఞానవంతులను చేసేందుకు ఏర్పాటు చేసిన సర్కార్ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న అతిథి అధ్యాపకుల పరిస్థితి చాలా దయనీయంగా మారింది. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు గడుస్తున్నా వారికి వేతనాలు చెల్లింపు లేవు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 22 మంది అతిథి అధ్యాపకులు పనిచేస్తున్నారు. వీరంతా నిత్యం జేబులో తడుముకుంటూ ప్రతినెలా జీతం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విద్యాసంవత్సరంలో జులై నుంచి అతిథి అధ్యాపకులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఒక్కో ఉపాధ్యాయునికి ఒక పీరియడ్‌కు రూ.390 చొప్పున నెలకు సుమారు 28,080 వేతనాన్ని ప్రభుత్వం చెల్లించాలి. గత ఆరు నెలలుగా జీతాలు రావడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కళాశాలలో పనిచేసే అతిథి అధ్యాపకులకు వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. అతిథి అధ్యాపకులకు గతంలో ఒక్కో పీరియడ్‌కు రూ.300 చొప్పున నెలకు 72 పీరియడ్లకు గాను(గరిష్ఠంగా) రూ.21,600 వేతనం వచ్చేది. కానీ ఇప్పుడు 30 శాతం పెంచడంతో పీరియడ్‌కు రూ.390 చొప్పున 72 పీరియడ్లకు రూ.28,080 రావాలి. పెంచిన వేతనం మాత్రం నేటికీ అందుకోలేదని అతిథి అధ్యాపకులు వాపోతున్నారు. జూలైలో నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటికీ వారి విధుల పునరుద్ధరణకు సంబంధించిన అధికారికంగా ఉత్తర్వులు రాలేదు. కొందరు మాత్రం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కళాశాల ప్రిన్సిపాల్ ఆమోదంతో అనధికారికంగా కొనసాగుతూ పాఠాలు బోధించారు. అలాంటి వారికి ప్రభుత్వం వేతనాలు చెల్లిస్తుందా లేదా అనే సందేహాలను నివృత్తి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే వారికి వేతనాలు చెల్లిస్తామని ఉత్తర్వులు ఇచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10 ఉన్నాయి. జిల్లాలో తంగళపల్లి, వీర్నపల్లి, బోయినపల్లి మండలాల్లో తప్ప జిల్లాలో 10 మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నాయి. జిల్లాలో మూడు వృత్తి విద్య కాలేజీలు ఉన్నాయి. అందులో నూతనంగా ఎంఎల్‌టి, ఎంపీహెచ్‌జెడ్ కోర్సులను ప్రవేశపెట్టారు. వీటికోసం నూతన అధ్యాపకులను నియామకం జరగాల్సి ఉంది. సిరిసిల్ల గర్ ్ల్స జూనియర్ కళాశాలలో ఒక అధ్యాపకుడు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఒక పోస్టు ఖాళీ ఉందని సమాచారం. అందులో కూడా ఒక అతిథి అధ్యాపక పోస్టు నియామకం జరగాల్సి ఉంది.



## నేడు ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు

# బహిరంగ సభ

మొదటి పేజీ తరువాయి...



బహిరంగా సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ సభకు జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ముఖ్య అతిథిగా వస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అనేది వైరస్ అయితే బిజెపి అనేది ఒక వ్యాక్సిన్‌లా పని చేస్తూందని అన్నారు. దేశ ప్రజలకు వ్యాక్సిన్ కావాలా? వైరస్ కావాలా? అనే విషయాన్ని వారే నిర్ణయించుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. బిఆర్ఎస్ కార్యాలయం పెయింట్ ఆరకముందే విఆర్ఎస్ అవుతుందని జోష్యం చెప్పారు. కొండగట్టు బాధితులను ముఖ్యమంత్రి కేసిఆర్ ఎందుకు ఆదుకోలేదో తెలపాలని డిమాండ్ చేశారు. నారాయణపూర్ ప్రజలకు ఎందుకు అండగా నిలబడలేదని ప్రశ్నించారు. కేసిఆర్, అతని అనుచరులు దాదాగిరి, గూండాగిరి చేస్తే రోడ్ల మీద తిరిగే పరిస్థితులు ఉండవనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ యావత్ సమాజం మార్పు కోరుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఒక బ్లాక్‌మెయిలర్ అని త్వరలోనే, అందరి బండారం బయట పడుతుందని తెలిపారు. బెంగూళుర్, హైదరాబాద్ డ్రగ్స్ కేసును రి ఓపెన్ చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎవరు ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేశారో ప్రజలకు స్పష్టంగా అర్థమైందని అన్నారు. ముఖ్యమంత్రికి సంబంధించిన వ్యక్తులు ఆ కేసుల్లో ఉన్నారు కాబట్టే, కేసులను క్లోజ్ చేశారని ఆరోపించారు. ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. 5వ విడత పాదయాత్రలో బాగంగా వివిధ వర్గాల ప్రజల నుంచి 2237 వినతి పత్రాలను స్వీకరించినట్లు వెల్లడించారు. అందులో అత్యధికంగా నిరుద్యోగుల నుంచే వినతి పత్రాలు అందుకున్నట్లు తెలిపారు. 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిరుద్యోగభృతిని కూడా ప్రభుత్వం అమలు చేయడం లేదని మండిపడ్డారు. రేషన్ కార్డ్‌లు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్‌లు ఇండ్లు అందక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బూటకపు వాగ్దనాలతో తెలంగాణ ప్రజలను కేసిఆర్ మోసం చేస్తున్నడని ఆరోపించారు. రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని అన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటామని ప్రకటించారు.





# ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

**- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు**
**- సెస్ ఎన్నికల అభ్యర్థులను ప్రకటించిన బిఆర్ఎస్**

**వేములవాడ, ప్రభాతవార్త :**

సిరిసిల్ల సహకర విద్యుత్ సంఘం ఎన్నికల్లో బిఆర్ఎస్(టిఆర్ఎస్) పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ(సెస్) పాలకవర్గ ఎన్నికలకు భారత రాష్ట్ర సమితి అభ్యర్థులను ప్రకటించారు. వేములవాడటౌన్ అభ్యర్థిగా నామాల ఉమ లక్ష్మీరాజం(బీసీ), వేములవాడ రూరల్ అభ్యర్థిగా ఆకుల దేవరాజం(బీసీ), వేములవాడ అర్బన్ అభ్యర్థిగా రేగులపాటి హరిచరణ్‌రావు (ఓసి), కోనరావుపేట అభ్యర్థిగా దేవరకొండ తిరుపతి(బిసి), చందుర్తి అభ్యర్థిగా పొన్నాల శ్రీనివాసరావు(ఓసి), రుద్రంగి అభ్యర్థిగా ఆకుల గంగారాం(బిసి)లను అధిష్టానం ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఉచిత నాణ్యమైన నిరంతర విదునయత్‌తో పాటు రైతాంగానికి సాగునీరు, రైతుబంధు, రైతుభీమా, పంటల కొనుగోలులాంటి సౌకర్యాలను ఏర్పాటు చేసి రైతులకు వెన్నుదన్నుగా ఉన్న విషయాన్ని గమనించాలన్నారు. అదేవిధంగా పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, అర్హులందరికీ ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, తదితర సంక్షేమ కార్యక్రమాల ద్వారా వినియోగదారులందరికీ మౌలిక వసతుల కల్పన ద్వారా నిరంతరం వారి జీవన



ప్రమాణాలు పెంచడానికి అన్ని విధాలా కృషిచేయడం జరిగిందన్నారు. సిరిసిల్ల సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రైతులు, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, సెస్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటం చేసేవారందరికీ సిపిఎం అండగా ఉంటుంది

**వేములవాడ, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని పేద ప్రజల సమస్యలపై పోరాటం చేసే ప్రతి ఒక్కరికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన సిపిఐ నియోజకవర్గ విస్తృత సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు ఇండ్లు, ఇంటి స్థలాలు, తిండిలేక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై 8 ఏండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు పేద ప్రజలకు ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ప్రైవేటుపరం



చేస్తూ, ఆదాని, అంబాని వంటి బడా వ్యాపారులకు దాసోహం అవుతూ పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, ఇలాంటి వారిని అరికట్టేందుకు రాబోయే రోజుల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మిలిటెంట్ పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. అలాగే వేములవాడలో ఉన్న ఇండ్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించాలని, దళితులకు కేటాయించిన భూమిని తిరిగి వారికి అప్పగించేలా స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని లేనియెడల సిపిఐ పార్టీ పక్షాన త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళన కార్యనరకమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపాడు. నరపజా సమస్యలపై పోరాటం చేసే ప్రతిఒక్కరికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకు ముందు వేములవాడ పట్టణ సమీపంలోని పల్ల గుట్ట వద్ద గతంలో దళితులకు ఇచ్చిన భూములు ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుకల్లోకి వెళ్లిన విషయాన్ని తెలుసుకున్న ఆయన సదరు భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వేణు, వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్లా దేవరాజ్, వేములవాడ రూరల్ మండల కార్యదర్శి శీలం నర్సయ్య, గాజుల పోశెట్టి, పండుగ పోషయ్య, తాళ్లపల్లి లచనచయ్య, అంగూరి ప్రశాంత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఎంపీపీ పడగల మానస రాజు అన్నారు. తంగళపల్లి మండలం బద్దెనపల్లి తెలంగాణ వెల్ఫేర్ సాంఘీక సంక్షేమ పాఠశాల, కళాశాలలో బుధవారం వాయిస్ ఫర్ గర్ల్స్ దిశ క్యాంపును నిర్వహించారు. ప్రిన్సిపాల్ పద్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పడగల మానస, ప్రసూన నర్సయ్యలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మ మాట్లాడుతూ విద్యార్థినులు ఇట్టి క్యాంపును సద్వినియోగం చేసుకొని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని, భవిష్యత్తులో ముందుకు సాగాలన్నారు. ఎంపీపీ పడిగెల మానస మాట్లాడుతూ మేము చదువుకునే రోజుల్లో ఎలాంటి తోడ్పాటు కానీ అవకాశాలు కానీ ఉండేవి కావని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని, ఇట్టి అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయురాలు స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాధవి, ఫీల్డ్ కోఆర్డినేటర్ సిహెచ్.కీర్తి, దిశా క్యాంపు కౌన్సిలర్ అక్షయ, లక్ష్మి ప్రసన్న, హారిక, మధుశ్రీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థికసాయం



**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఓ నిరుపేద యువతి వివాహానికి మండల కేంద్రానికి చెందిన కైరా సాగర్‌గౌడ్ అనే వ్యక్తి వివాహ ఖర్చుల కోసం ఐదు వేల రూపాయలను బుధవారం చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ అజీమ్ చేతుల మీదుగా యువతి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన సుద్దాల దేవయ్య రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. దేవయ్య కూతురి పెళ్లికి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాగా ఆజీమ్ పలువురి దాతల సహకారంతో యువతి వివాహానికి ఆర్థికసాయం అందిస్తున్నారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి నిరుపేద యువతి వివాహానికి ఆర్థికసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పులి నారాయణ ఉన్నారు.

## చందుర్తి సెస్ డైరెక్టర్ కోసం రెండు నామినేషన్లు

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి సెస్ డైరెక్టర్ కోసం ఇద్దరు అభ్యర్థులు బుధవారం నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సనుగుల మాజీ ఎంపీటీసీ కవిత భర్త సురేందర్‌రావు నామినేషన్ దాఖలు చేశారు. సురేందర్‌రావు నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, జడ్పీటీసీ నాగం కుమార్, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు ఎగోలపు శ్రీనివాస్, జవాజి నాగరాజు, బొల్లిపెల్లి చిరంజీవి, బొడిగె అనిల్‌గౌడ్, ఇందూరి మధు, ధర్మపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొని మద్దతు ప్రకటించారు. అలాగే స్వతంత్ర అభ్యర్థిగా మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. అధికార టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పొన్నాల శ్రీనివాస్‌రావు గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. బిజెపి పార్టీ నుండి అభ్యర్థిని ప్రకటించలేదు. నామినేషన్లకు గురువారం చివరిరోజు కావడంతో మరిన్ని నామినేషన్లు పడే అవకాశం ఉంది.

## కేటీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

**- ప్రజలకు ఇచ్చిన మాట కోసమే**
**కేటిఆర్‌తో కలిసి పనిచేస్తున్న**
**- సర్పంచ్ కట్కం శ్రీధర్ పంతులు**

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



రాష్ట్ర మంత్రి కేటిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు ఇచ్చిన మాట కోసమే కేటిఆర్‌తో కలిసి పనిచేస్తున్నట్లు టిఆర్ఎస్ నాయకులు, గంభీరావుపేట సర్పంచ్ కట్కం శ్రీధర్ పంతులు అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడిగిన వెంటనే గంభీరావుపేట లింగన్నపేట మానేరువాగుపై 17 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులతో పాటు, పాలనాపరమైన అనుమతులు మంజూరు చేయడం పట్ల మంత్రి కేటిఆర్‌కు, రోడ్లు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు వెడల్పులో రెండు ఎకరాల భూమిని కోల్పోతున్నానని, కోట్లు విలువ చేసే భూమిని అభివృద్ధి కోసం కేటాయిస్తున్నానన్నారు. నా సర్పంచ్ పాలనా కాలంలో నాలుగు దశాబ్దాలపైగా అపరిష్కృతంగా ఉన్న బ్రిడ్జి సమస్యలు పరిష్కారం అవడం ఒక ప్రజాప్రతినిధిగా గర్వపడుతున్నా అన్నారు. ఒక ప్రాంతాన్ని అభివృద్ధి ఎలా పరచాలో మంత్రి కేటిఆర్‌ను చూసి నేర్చుకోవాలన్నారు. రోడ్డు విస్తరణకు కూడా మంత్రి కేటిఆర్ అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానన్నారని, త్వరలోనే అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి రోడ్డు వెడల్పు చేపడతామన్నారు. దేశంలోనే నాలుగు సహకార విద్యుత్ సంఘాల్లో పేరుగాంచిన సిరిసిల్ల సహకార విద్యుత్ సంఘం డైరెక్టర్ స్థానం గౌరనేని నారాయణరావుకు అధిష్టానం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు భారత రాష్ట్ర సమితి పార్టీ చేస్తున్న సేవలను గుర్తిస్తూ సహకార విద్యుత్ సంఘం ఎన్నికల్లో ఓటు కలిగిన ప్రతిఒక్కరూ పార్టీ బలపరిచిన గౌరినేని నారాయణరావుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ప్రగతి దేశమంతా చూపెట్టడానికి భారత రాష్ట్ర సమితి పార్టీ పెట్టడం జరిగిందన్నారు.

## ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ లక్ష్మి ప్రసన్న**

**రుద్రంగి, ప్రభాతవార్త :**



ప్రభుత్వ రంగంలో నడుస్తున్న రోడ్డు రవాణా సంస్థను కాపాడుకోవడంతో పాటు ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల డిపో మేనేజర్ లక్ష్మి ప్రసన్న అన్నారు. బుధవారం మానాల గ్రామపంచాయతీ ఆవరణలో ఆర్టీసీ సిబ్బంది ఆధ్వర్యంలో ఆర్టీసీ సేవలు, ఉచిత పనులపై డిపో మేనేజర్ లక్ష్మి ప్రసన్న, ట్రాఫిక్ సూపరిండెంట్ గుగులోత్ ఫుల్‌సింగ్ నాయక్, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ నుంచి అందిస్తున్న రాయితీలు, బస్ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థినీలతో పాటు ఏడవ తరగతి విద్యార్థులకు అందిస్తున్న రాయితీతో కూడిన ఉచిత పాస్ సౌకర్యాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సదరన్ సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులతో పాటు అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులకు కూడా ఉచిత పాస్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని ఇందిరాచౌక్‌లో కార్గో ఆఫీసు ఉందని కార్గో పార్సిల్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఎగ్జిక్యూటీవ్ రమేష్, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్‌పెక్టర్ గోపాల్, మోహన్, పంచాయతీ కార్యదర్శి బాబు, భూమా నాయక్, రమేష్, పంతులు, నాయిని శ్రీనివాస్, పాల్గొన్నారు.

## కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

**రుద్రంగి, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కొనుగోలు ఆఫీస్‌పై దాడిని ఖండిస్తూ పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రం నుండి జిల్లాలోని ఆర్డీవో కార్యాలయం నుండి అంబేద్కర్ చౌక్ వరకు పాదయాత్రగా వెళ్లి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రైతుల ద్వారా జనుము విత్తనాల ఉత్పత్తుల సేకరణ

**మల్యాల, ప్రభాత వార్త:**

తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ యాసంగిలో రైతులకు చెందిన పొలాలలో జనుము విత్తన పంటలను సాగు చేయాలని అట్టి ఉత్పత్తులను తిరిగి రైతుల ద్వారా కొనుగోలు చేసేందుకు ఆసక్తి గల రైతుల నుండి పంటల సాగుకు ప్రోత్సహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి పాక సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పండించిన జనుము విత్తనాల ఉత్పత్తిని బై బ్యాక్ విధానం అమలు చేసి కార్పొరేషన్ గత సంవత్సరం రైతులకు క్వింటాల్ జనుము విత్తనాల కు రూ. 6000 చొప్పున కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గల ఆసక్తి గల రైతులు ఈ పంటల బై బ్యాక్ విధానం సాగు గురించి సంబంధిత మండల వ్యవసాయ అధికారి లేదా తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ రీజనల్ మేనేజర్ సెల్ 9849908754 నంబర్‌లో సంప్రదించాలని వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

**-- విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు వహిస్తే అధిక దిగుబడులు....**

రైతులు యాసంగిలో సాగు సందర్భంలో విత్తనాల ఎంపికలో సరైనా జాగ్రత్తలు వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, నూతన సంస్థ రీజినల్ మేనేజర్లు కోరారు. ప్రతికూల వాతావరణంలో కూడా తెగుళ్ళు రోగాలు తట్టుకుని ఎదుర్కొనే శక్తి గల విత్తనాలనే ఎంపిక చేసుకోవాలని వారు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంచే గుర్తింపు పొందిన తెలంగాణ సీడ్స్ పేరుతో వివిధ రకాల మేలైన విత్తనాలను రైతులకు అందజేస్తునట్లు వారు తెలిపారు. నాణ్యమైన అధిక దిగుబడి నిచ్చే వరి, పెసర, మినుము, పొద్దుతిరుగుడు విత్తనాలను సమీపంలోని సహకార సంఘాలు లేదా ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, మార్కెటింగ్ సంఘాల ధృవీకరణ ఆథరైజ్డ్ డీలర్ల వద్ద విత్తనాలు అందుబాటులో ఉంటాయని ఈ సౌకర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ వ్యూహకర్త సునీల్ కర్గోల్ హైదరాబాద్ కార్యాలయాన్ని సందర్శించగా ముందస్తు సమాచారం లేకుండా నోటీసులు ఇవ్వకుండా హైదరాబాద్ పోలీసులు చేసిన దాడిని తీవ్రంగా నిరసిస్తూ పిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మలను తగలబెడతారని ముందస్తుగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డిని, జమ్మికుంట పట్టణ నాయకులు పూదరి శివ కుమార్ గౌడ్ ను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదే విధంగా జిల్లా ఎస్‌టి సెల్ ఉపాధ్యక్షులు మానుపాటి సురేష్, (సూర్య) ఇల్లందకుంట మండల నాయకులు కనుమల్ల రామకృష్ణ, ఇల్లందకుంట యూత్ కాంగ్రెస్ నాయకులు గంగారపు మహేష్, జమ్మికుంట బిసి నాయకులు మండా అశోక్ గౌడ్, మ్యాకమల్ల అశోక్ మత్స్యశాఖ నాయకులు రాకేష్‌లను ముందస్తుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..... అరెస్టులతో కాంగ్రెస్ పార్టీని ప్రజల హృదయాల నుండి వేరు చేయలేరని, బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

## అక్రమ అరెస్టులకు తెరలేపిన రాష్ట్ర ప్రభుత్వం

**వీణవంక, ప్రభాత వార్త:**

హైదరాబాద్‌లో మంగళవారం కాంగ్రెస్ వ్యూహకర్త వార్ రూమ్‌పై పోలీసులు దాడిని నిరసిస్తూ అన్ని మండల కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వ



దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను వీణవంక పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ...... ప్రజాస్వామ్యంలో నిరసన తెలుపడం ప్రతి పౌరుని హక్కు అని, అలాంటి హక్కులను కాలరాస్తూ పోలీస్ వ్యవస్థతో రాజ్యమేలుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. అప్రజాస్వామికంగా ప్రతిపక్ష నాయకులను అక్రమ అరెస్టులకు పూనుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, చదవు జైపాల్ రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, సుఖాసి యాదగిరి, గుంపుల గట్టయ్య, మందల అనిల్ రెడ్డి, సలీం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి మన్నెంపల్లి ఉప సర్పంచ్ చేయూత

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

మండలంలోని మన్నెంపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల రాజ్యలక్ష్మి



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అనగోని సంపత్, దరిపల్లి వేణు కుమార్, సుధగోని సదయ్య గౌడ్, బీనపల్లి రాజు, సిర్ర అనిల్, నాంపల్లి ప్రవీణ్, దరిపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీల పనులను అడ్డుకున్న రైతులు, గ్రామస్థులు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఇసుక క్వారీ మంజూరు కాగా పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌ను రైతులు, గ్రామస్థులు అడ్డుకున్నారు. ఇసుక తోడితే పూర్తిగా తమ పొలాలు ఎండిపోతాయని, పొలాల గుండా లారీలు వెళ్తే దుమ్ముతో పంటలు పండవని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇసుక క్వారీల అనుమతులు రద్దు చేయాలని, లేదంటే పురుగుల మందు త్రాగి పొలాల వద్దే చనిపోతామని హెచ్చరించారు. తమ తాతల కాలం నుండి భూమిని, మానేరు నే నమ్ముకుని బ్రతుకుతున్నామని, అందరం రెండు, మూడు ఎకరాల భూమి ఉన్న వాళ్ళమే, ఈ భూములు కోల్పోతే ఎలా బ్రతకాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



## వాగేశ్వరిలో జాతీయ ఇంధన పొదుపు దినోత్సవం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

మండలంలోని రామకృష్ణకాలనీలో గల వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ ఇంధన పొదుపు దినోత్సవం సందర్భంగా పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటిషన్ పోటీలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంద్ర శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్, ఐఐసి కన్వీనర్ జి.ఎస్ అరుణ్ కుమార్, కో ఆర్డినేటర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సహాయం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎలుబాక సరోజన



అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య మృతురాలికి నివాళులు అర్పించి భర్త వెంకటయ్యను పరామర్శించి 2వేల రూపాయల తక్షణ కర్తవ్యం కొరకు ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ వెంట వార్డ్ మెంబర్లు మాడ రవీందర్ రెడ్డి, రాజయ్య, వికలాంగుల మండల అధ్యక్షులు పైడిమల్ల శ్రీనివాస్, తాటిపాముల రాజు, ఎలుబాక రాజయ్య, ఎలుబాక సదానందం, ఎలుబాక తిరుపతి, ఎలుబాక మొగిళి, లింగయ్యలు ఉన్నారు.

## ఢిల్లీలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవానికి తరలిన నాయకులు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

ఢిల్లీలో బుధవారం బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవ వేడుకల్లో



మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, టిఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉళ్ళేంగుల ఏకానందం, ఆత్మ కమిటి చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, నాయిని వెంకట్ రెడ్డి, దుంద్ర రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలి

**పాలకుర్తి, డిసెంబరు14 ప్రభాతవార్త :**

విష్ణువర్ధన్‌రెడ్డి భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధించి గ్రామానికి మంచి పేరు తేవాలని మల్లంపల్లి గ్రామ సర్పంచ్ గిరగాని హేమలత కుమారస్వామి సద్గురు సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సెలువోజు చంద్రమౌళి అన్నారు. బుధవారం మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన పుర్మ విష్ణువర్ధన్‌రెడ్డి ట్రిపుల్‌ఐటీలో బీటెక్ పూర్తి చేసి అత్యధిక మార్కులు సాధించి గోల్డ్‌మెడల్ అందుకోవడంతో గ్రామస్థులు సద్గురు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విష్ణువర్ధన్‌రెడ్డి జీవితంలో ఎన్నో విజయాలు అందుకొని దేశం గర్వపడేలా చేయాలని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వారికి తోడ్పాటు అందించాలని అన్నారు.

## కబడ్డీ క్రీడాకారులను అభినందించిన సర్పంచ్ సారంగపాణి

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు14 ప్రభాతవార్త :**

మండలంలోని చాగల్లు గ్రామంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపికలలో భాగంగా ఎంపికైన విద్యార్థులను జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చాగల్లు గ్రామసర్పంచ్ పోగుల సారంగపాణి అభినందించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సారంగపాణి మాట్లాడుతూ ఈనెల 16,17,18,19 తేదీలలోజరగబోయే రాష్ట్రస్థాయి కబడ్డీ చాంపియన్ షిప్‌లో పాల్గొనే విద్యార్థులు పట్టుదలతో ఆడి జాతీయస్థాయిలో రాణించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, కోశాధికారి చింతకింది సుధాకర్, జఫర్‌గడ్ మండల ప్రధాన కార్యదర్శి రాజు, పీఈటీలు, సఫీర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# టెక్నికల్ అభ్యర్థులకు పోలీసు శారీరక దేహదారుఢ్య పరీక్షలు

**- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

బుధవారం ఆరవ రోజు టెక్నికల్ పోస్టులకు సంబంధించిన అభ్యర్థులకు, జనరల్ అభ్యర్థులకు పోలీసు కానిస్టేబుల్ ఎస్సై సంబంధించిన శారీరక దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా పూర్తి అయినట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం 1178 అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 1003 అభ్యర్థులు హాజరై 407 అభ్యర్థులు అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత పొంది చివరి రాత పరీక్షకు అర్హత సాధించారు. టెక్నికల్ పోస్టులకు సంబంధించిన 374 మంది అభ్యర్థులు శారీరక దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యారు. కొంత మంది అభ్యర్థులకు వైద్యపరంగా



ఇబ్బందులు ఉన్నందున పోలీసు నియామక మండలికి అభ్యర్థన తెలిపి చివరి రోజు అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ 17,19 తేదీల్లో పరీక్షలు నిర్వహించేలా కృషి చేస్తానని తెలిపారు. రిస్ట్ బ్యాండ్, ఆర్ఎఫ్ ఐడీ టెక్నాలజీ వల్ల ఖచ్చితమైన సమయం రావడం వల్ల అభ్యర్థులందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఎటువంటి సమస్యలు లేకుండా అరవ రోజు పోలీసు దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా పూర్తి అయి నట్లు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సి సమయ్ జాన్ రావు, డీఎస్పీలు ఉమేందర్, ఎన్ఎస్‌వి వెంకటేశ్వరరావు, ఎస్ ఉపేందర్, సీహెచ్ నగేందర్, ఐ జీవన్‌రెడ్డి, ఎస్ సుందర్‌రావు, పోలీసు కార్యాలయం ఏవోయూ నూస్ అలీ, సూపరింటెండెంట్లు జోసెఫిన్, ప్రభాకట్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## మండల స్థాయి గణిత ప్రతిభ అన్వేషణ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో సంబరాలు-2022ను పురస్కరించుకొని బుధవారం మండల స్థాయి గణిత ప్రతిభ అన్వేషణ పరీక్ష నేరడిగొండ ఎంఈఓ భూమారెడ్డి పర్యవేక్షిణలో జరిగింది. గణిత ఉపాధ్యాయులు సబిత, గోవర్ధన్ సమక్షంలో నిర్వహించారు. ఈపరీక్షలో ప్రథమ బహుమతి ఎస్. నందిని, ద్వితీయ స్థానంలో ఎస్. రోపిణి, ఎం. సాయిచరణ్ నిలిచారు. వీరు ఈనెల 17న జరిగే స్థాయి గణిత ప్రతిభ అన్వేషణ పరీక్షలో పాల్గొంటారని ఎంఈఓ భూమారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల గణిత ఉపాధ్యాయులు అనిల్, చింతమన్, సురేందర్, సుఖేందర్, సంధ్య, దినేష్‌లు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ వైస్ ఎంపీపీ

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ మండలంలోని శ్యామ్‌పూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన వైస్ ఎంపీపీ డి బాలాజీ ఎంఈఓ శ్రీనివాస్ బుధవారం మధ్యాహ్నం ఆగ్రమాంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. అలాగే విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనం కూడా వారు పరిశీలించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లిక, వైస్ ఎంపీపీ డి బాలాజీ, ఎంఈఓ శ్రీనివాస్, పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరి యువత ఉన్నత స్థానాల్లో నిలవాలి

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వరుణ్‌రెడ్డి**

ఉట్నూర్,ప్రభాతవార్త:



గిరి యువత కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాల్లో నిలవాలని ఐటీడీఏ పీఓ కె వరుణ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉట్నూర్‌లోని క్రీడా ఆశ్రమ పాఠశాల, ఐటీఐ కళాశాలను ఆదిలాబాద్ జిల్లా శిక్షణ సహాయ కలెక్టర్ పి. శ్రీజతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా క్రీడా పాఠశాలలో వంటగదిలో శుభ్రతను, ఆహార పదార్థాలు, కూరగాయలు, భోజన నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెన్, సిబ్బందికి సూచించారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకొని ఆ దిశగా సాధన చేయాలని సూచించారు. ఒకరి దగ్గర పని చేసే బదులు నలుగురికి ఉపాధి చూపేలా గిరి యువత ఎదగాలని దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉత్తం, వార్డెన్ దుర్వ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పార్టీ బీఆర్ఎస్ పార్టీకి ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం నుంచి గుర్తింపు లభించడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పార్టీని దేశంలోని నలుమూలాల విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధంగా చేస్తున్నారు. అందులో భాగంగానే ఢిల్లీలోని సర్దార్ పటేల్ రోడ్‌లో బుధవారం బీఆర్ఎస్ జాతీయ కార్యాలయాన్ని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న, రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం

ఉట్నూర్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ కార్యవర్గంలో ఆదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఖానాపూర్ నియోజక వర్గ నాయకులు వెడ్మ బొజ్జు పటేల్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి లభించిన సందర్భంగా ఖానాపూర్ నియోజక వర్గం ఉట్నూర్ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బిరుదుల లాజర్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర, సీనియర్ నాయకులు ఖయ్యాం, నిసార్, రవి, అర్షద్, యువజన కాంగ్రెస్ నాయకులు అరకిల్ల పరమేశ్వర్‌రావు, నగేష్, మహిళ కాంగ్రెస్ నాయకులు రాధబాయ్, నీలబాయ్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## గిరి రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించేలా ప్రోత్సహించండి

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వరుణ్‌రెడ్డి**

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఏజెన్సీ ప్రాంత రైతులు వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులు పాటించి అధిక లాభాలు ఆర్జించేలా వారిని ప్రోత్సహించాలని ఐటీడీఏ పీఓ కె. వరుణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఉట్నూర్ హార్టికల్చర్ నర్సరీ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. నర్సరీలో నూతనంగా నాటిన జమ, టమాట, మిరప, వంకాయ, వివిధ ఆకు కూరలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడారు. నర్సరీలో పండించిన పంటలకు అధిక లాభాలు వచ్చే పంటలపై గిరిజన రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఓఎస్‌డీ కృష్ణయ్య, ఉద్యానవన శాఖ అధికారి సుధీర్, సిబ్బంది శివమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాపడిపూజ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ సమక్షంలో చేపడుతున్న అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని మహాపూజ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఎమ్మెల్యే జోగురామన్న సతీమణి రమాదేవిలు మహా పడిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ప్రజలు తెలంగాణ రైతాంగం సంతోషంగా ఉండాలని జోగు కుటుంబ అయ్యప్పను వేడుకున్నారు. మహాపడిపూజ కార్యక్రమంలో ప్రముఖ సినీ గాయకుడు జేసుదాస్ కుమారుడు చేత ప్రత్యేకంగా ఏర్పాటు చేసి భజన సంకీర్తన కార్యక్రమం అయ్యప్ప భక్తులను అకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి, పలువురు నాయకులు అయ్యప్పలు వేల సంఖ్యలో స్వామివారి కృపకు కటాక్షులయ్యారు.

## 18న చలో హైదరాబాద్ కార్యక్రమం

ఆదిలాబాద్, ప్రభాతవ్రాత:

తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యత కల్పించి ప్రభుత్వ పాఠశాలలో, జూనియర్, డిగ్రీ కళాశాలలో సాంకేతిక, వృత్తి విద్యా కళాశాలలో, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న పీఈటీ, పీడీ పోస్టులను భర్తీ నోటిఫికేషన్ కోసం 2015 సంవత్సరాల నుంచి అనేక సందర్భాల్లో నిరసనలు, ధర్నాలు చేశామని నిరుద్యోగ, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాబాడే రాష్ట్రపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెంటనే నోటిఫికేషన్ వేయాలని ఈనెల 18న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమాన్ని నిరుద్యోగ, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

## పూలాజీ బాబా చూపిన మార్గంలో నడవాలి

ఉట్నూర్,ప్రభాతవార్త:

సద్గురు పూలాజీ బాబా చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఉట్నూర్ మండలంలోని సుద్ద గూడ గ్రామంలో ఉన్న శ్రీ పూలాజీ బాబా ధ్యాన మందిరం 8వ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సత్సంగ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్రా జైవంతురావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్‌లైన్‌లో ఓటరు నమోదు చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త : నూతన ఓటరు నమోదు కొరకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్లతో ఓటరు నమోదుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2023లో భాగంగా జనవరి 2023న తొలి జాబితా రూపొందించే కార్యక్రమంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. నూతన ఓటరు నమోదు కొరకు వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అదే విధంగా ఓటరు జాబితాలో తొలగింపుల కొరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించి నోటులను జారీ చేసి వివరాలు నిర్ధారణ చేసుకున్న తర్వాతనే జాబితాలో నుండి తొలగింపుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుది జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ఏజెంట్ల సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన జాబితా తయారు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ జిల్లాలోఇన రెండు నియోజకవర్గాల పరిధిలో నూతన ఓటరు నమోదు, పేరు, చిరునామా ఇతర వివరాల మార్పు, తొల గింపుల కొరకు అందిన దర ఖాస్తులను గడువు తేదీలోగా క్షుణంగా పరిశీలించి తగు చర్యలు తీసు కుంటామని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి వివరాలు తొల గింపునకు చర్యలు చేపట్టడంతో పాటు దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల ఓట్ల నమోదుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అందిన ప్రతీ దరఖాస్తుకు సంబంధించి బూత్ స్థాయి అధికారులతో వారి పరిధిలోని ఇంటింటికి వెళ్లి వివరాలు పరిశీలించి నమోదు చేసేలా చర్యలు చేపడుతున్నామని, ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి బాలల సంరక్షణ కమిటిని ఎన్నుకున్నారు. ఎంపీపీ చైర్మన్‌గా, సీడిపిఓ కన్వీనర్‌గా 13 మంది సభ్యులతో కమిటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమాజంలో బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని, భావి తరాల పౌరులైన బాలలను పరిరక్షించడం కోసం అందరూ కృషిచేయాలని ప్రమాదకర పరిస్థితుల్లో బాలలను రక్షించడానికి కమిటిని ఎన్నుకున్నట్లు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రె ప్రవీణ్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటిలను సమన్వయం చేస్తు వారికి సలహాలు, సూచనలు అందిస్తు గ్రామస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను మండల స్థాయిలో బాలల పరిరక్షణ కమిటి పరిష్కరించే విధంగా కృషిచేయాలని ఆయన కోరారు. మండలంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, బాలలు బడికి వెళ్లే విధంగా చూడాలని, బాల కార్మికులు లేకుండా చూసుకునే బాధ్యత ప్రతీ ఒక్కరికి ఉందని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు భంగం కలిగితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో బాలల హక్కులను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ మాధవి, ఎంపిఓ రమేష్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కరుణ, చైల్డ్‌లైన్ ప్రతినిధి బాల ప్రవీణ్ పోలీసు అధికారి శ్రీకాంత్, సీఆర్‌పి సత్యనారాయణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, యువకులు పాల్గొన్నారు.

## కూలీల పెంపుకోసం హమాలీల ధర్నా

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలోని బియ్యం గోడాం వద్ద బుధవారం మండలంలోని హమాలీలు వారి హమాలీ చార్జీలు పెంచాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం గతంలో హమాలీల కూలీలను పెంచుతున్నట్లు చెప్పినప్పటికి ఇప్పటి వరకు హమాలీలకు కూలీలు పెంచడం లేదని కావున తమకు కూలీలు పెంచినట్లు జీవో వచ్చేంత వరకు తాము నిరసన తెలుతున్నట్లు హమాలీ సంఘం మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ తెలిపారు. రోజు వారి ఖర్చులు పెరిగినందున తమకు కూడా ప్రభుత్వం తగు విధంగా కూలీలు పెంచాలని అన్నారు. ఈ నిరసనలో హమాలీలు గొర్లపెల్లి వెంకటేష్, మారుతి,రమేష్, శంకర్, గణేష్, బాపురావు,గొంతయ్య, సతీష్,మల్లేష్,స్వీపర్ కమల పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఐక్యూమైండ్స్ సంస్థ ఆద్వర్యంలో అందిస్తున్న నిరుద్యోగులు, విద్యా ర్థులకు అందిస్తున్న కంప్యూటర్ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. బుధవారం ఆమె శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. విద్యార్థులతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఐక్యూమైండ్స్ సంస్థ పనిచేస్తుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఐక్యూమైండ్స్ ఆద్వర్యంలో అందిస్తున్న కోర్లు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా ఉత్తమ తెలంగాణలో యువతకు, విద్యార్థులకు ఐక్యూమైండ్స్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులకు యువతకు ఉపాధి శిక్షణ మరింత మెరుగపరిచాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం ఆమెకు సంస్థ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ మైండ్స్ సీఈఓ మహ్మద్ యాసిన్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని తెలంగాణ మైనారిటి గురుకుల బాలుర పాఠశాల-1(బలగల) చింతగూడ నంద ఖాళీగా ఉన్న పీజిటి సాంఘీక శాస్త్రము ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకై (పొరుగు సేవల కింద) దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మీర్ సుజాద్ అలీ హష్మీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి, అనుభవం కలిగిన అభ్యర్థులు ఈనెల 17వ తేదీ లోపు తమ దరఖాస్తులను పాఠశాలలో ప్రిన్సిపల్‌కు సమర్పించాలని, అదే రోజు ఇంటర్వ్యూ డెమో ఉంటుందని తెలిపారు. పిజిలో 55శాతం, బీఎడ్ అర్హత కలిగగి ఉండాలని ఆంగ్ల మాధ్యమం వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హత, ఆసక్తి, అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9885498810 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీపీ పెందూర్ మోతిరాం

కెరమెరి,ప్రభాతవార్త :



కెరమెరి మండలంలోని మోడి బాలికల ఆశ్రమ పాఠశాలలో భవన నిర్మాణ పనులను బుధవారం ఎంపిపి పెందూర్ మోతిరాం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడూతు భవన నిర్మాణంలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. తెరాస ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా మౌళిక వస్తువులు కల్పిస్తుంనది అన్నారు. ఈకార్యక్రమంలో ఝరి సర్పంచ్ కుంరం నాణేశ్వర్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పీఆఎస్‌ఏ సమన్వయ కార్యకర్తల మండల కమిటి ఎన్నిక

కెరమెరి,ప్రభాతవార్త :



కెరమెరి మండలంలోని ఏజెన్సి గ్రా మపంచాయతీ పీసా ముబలైజర్లుగా పనిచేస్తున్న పీసా ముబలైజర్స్ బుధవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల కమిటిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మడావి భరత్ భూషన్, ధనోరా గ్రామ పంచాయతీ మండల కార్యదర్శిగా కర్సె ంగా యాదవ్‌రావు, సంఘ్వీ గ్రామ పంచాయతీ వివిధ గ్రామ పంచాయతీల పీసా ముబలైజర్‌లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి అధ్యక్షుడు ఆత్రం శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటిని సభ్యులుగా సెడ్మెకె తుకారం సకాడ గ్రామ పంచాయతీ, కుంరం సాగర్ నిషాని గ్రామ పంచాయతీ, మెస్రం మాణిక్‌రావు సూర్దపూర్ గ్రామ పంచాయతీ, అడ ఆనంద్‌రావు కెరమెరి గ్రామ పంచాయతీ, పరమేశ్వర్ తుమ్మగూడ గ్రామ పంచాయతీ గా ఎన్నికయ్యారు.

## శివమల్లన్న స్వామి ఆలయంలో షష్టిబోనాల సందడి

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో షష్టిబోనాలు కొనసాగుతున్నాయి. బుధవారం కావడంతో ఉదయం నుండే ఆయా దూర ప్రాంతాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో ఆలయానికి తరలి రావడంతో భక్తులతో సందడి నెలకొంది. ఈ సంవత్సరం పండించిన పంటతో బోనాలు తయారుచేసి మార్గశిర షష్టి బోనాలు భక్తి శ్రద్ధలతో శివ మల్లన్న స్వామికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. షష్టిబోనాలకు వచ్చిన భక్తులు క్యూలైన్‌లో వెళ్లి ఆలయం శివమల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి సంతోష్ శర్మ భక్తులచే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఈజ్‌గాం గ్రామ పంచాయతీ, మున్సిపల్ కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో ట్యాంకర్ ద్వారా మంచినీటి సరఫరా చేయడం జరిగింది. అదే విధంగా ఆలయ ఆవరణలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈస్‌గాం పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఈఓ వేణుగోపాల్, ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా చూశారు.



# ఓటరు దరఖాస్తుల డిజిటలైజేషన్‌ను వెంటనే పూర్తిచేయాలి

## - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఓటరు దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో ఓటరు నమోదు, సవరణలకు సంబంధించిన ఫారం 6,7,8 ఆన్‌లైన్ డేటా ఎంట్రీ, ఓటరు జాబితా రూపకల్పన పై వీడియో సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతీ జిల్లాలో నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను డిసెంబర్ 26 లోపు పరిశీలించి డిస్పోజ్ చేయాలని, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆయన సూచించారు. ఎవరికైనా రెండు ప్రాంతాలలో ఓటరుగా నమోదు చేసుకున్న వివరాలను పరిశీలించి, అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఈఆర్‌ఓలు చర్య తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో వచ్చే సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయని, అధిక సంఖ్యలో ఓటరుగా నమోదు ప్రక్రియ జరిగే అవకాశం ఉందని, పకడ్బందీగా ఓటరు జాబితా సిద్ధం చేస్తే ఎన్నికల సమయంలో ప్రక్రియ సజావుగా జరుగుతుందని ఆయన తెలిపారు. ఓటరు నమోదు సమయంలో ట్రాన్స్ జెండర్‌లు, సెక్స్ వర్కర్లు వివిధ ప్రత్యేక వర్గాలతో సమావేశాలు నిర్వహించామని, వారందరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన దివ్యాంగులందరికీ ఓటు హక్కు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల వారీగా మ్యాపింగ్ చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వంద సంవత్సరాలు నిండిన ఓటర్ల సంఖ్య 6149 ఉందని, వివరాలను మరోసారి క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని ఆయన సూచించారు. ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశించారు. అనంతరం జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు తప్పనిసరి కావాలని, జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన వారందరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. డిసెంబర్ 15 లోగా నిర్మల్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాలకు సంబంధించిన ఫారం 6 దరఖాస్తులు పెండింగ్ లేకుండా ఈఆర్ఓ, ఏఈఆర్ఓకు సూచించారు. ఫారం 7,8లను నిశితంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్ఓ ఇంచార్జి లోకేష్, రెవెన్యూ డివిజినల్ అధికారులు స్రవంతి, రవికుమార్, సురేష్, తహసిల్దార్ సుభాష్ చందర్, డిటి రాకేష్ ఉన్నారు.



# దుబాయ్‌లో మృతిచెందిన యువకుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన శివరాత్రి నర్సయ్య ఇటీవల దుబాయ్‌లో అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన నవభారత్ వెల్ఫేర్ సొసైటి ఆద్వర్యంలో బుధవారం రోజు సభ్యులు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే శ్రీ భగత్ యూత్ సభ్యులు కూడా మరో పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబాన్ని సాకుదామని దుబాయ్ దేశం వెళ్లి అక్కడ అనారోగ్యంతో మృతిచెందడంతో కుటుంబం పరిస్థితి దయనీయంగా మారింది. దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని వారు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నవభారత్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు భీమలింగం, ఉపాధ్యక్షుడు సయ్యద్ నయిమ్, కార్యదర్శి ఎండి రియాజ్ కోశాధికారి ప్రవీణ్, సొసైటి సభ్యులు, భగత్‌యూత్ సభ్యులు, తదితరులు ఉన్నారు. ఆర్థిక సహాయం అందించిన యూత్ సభ్యులకు గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.



# అంబులెన్స్‌లో మహిళా ప్రసవం

## - తల్లీబిడ్డ క్షేమం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని బంద్రేవ్‌తాండకు చెందిన కల్పన అనే మహిళ బుధవారం రోజు 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. కల్పనకు పురిటినొప్పులు రావడంతో ఆమె భర్త 108కు సమాచారం అందించారు. సిబ్బంది వెంటనే అప్రమత్తమై అంబులెన్స్‌లో మహిళను నిర్మల్ ప్రసూతి ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో సాయినగర్ వద్ద ప్రసవించింది. ప్రసవం సమయంలో కొంత ఇబ్బంది ఏర్పడగా అంబులెన్స్ సిబ్బంది సాగర్, లక్ష్మణ్‌లు డాక్టర్లకు ఫోన్‌చేయగా వారు చెప్పిన సలహాలు, సూచనలు పాటించి కాన్పు చేపట్టారు. దీంతో మహిళా ప్రసవించింది. తల్లి బిడ్డలను క్షేమంగా నిర్మల్ ప్రసూతి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లిబిడ్డల పరిస్థితి బాగానే ఉందని ఈఎన్‌టి సాగర్ తెలిపారు.



# వానరానికి అంత్యక్రియలు చేసిన గ్రామస్థులు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని జౌవుళి గ్రామంలో బుధవారం రోజు ప్రమాదవశాత్తు ఓ వానరం మృతిచెందిది. జౌవులి గ్రామంలో అటు ఇటు తిరుగుతూ ప్రతీరోజు కనిపించే ఈ వానరం అకస్మాత్తుగా మృతిచెందడంతో, ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ మానవత్వాన్ని చాటే విధంగా గ్రామస్థులు ఆ వానరానికి తోపుడుబండిపై తీసుకెల్తూ అంత్యక్రియలు నిర్వహించారు.



# బీఆర్‌ఎస్ జాతీయ కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి అల్లోల

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఢిల్లీలో జరిగే బీఆర్‌ఎస్ జాతీయ కార్యాలయ ప్రారంభోత్సవంలో రాష్ట్ర దేవాదాయ, న్యాయ, అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. నిర్మల్, ముధోల్, ఖానాపూర్‌ల నుంచి ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, రేఖాశ్యాంనాయక్, జోగురామన్న, నాయకులు రాంకిషన్‌రెడ్డి, ఉన్నారు.




# నిర్మల్ వార్త

# బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని పాలకులు

## - సీపీఐ నియోజక వర్గ ఇంచార్జి రేగుంట చంద్రశేఖర్

*బెల్లంపల్లి, ప్రభాతవార్త :*

జిల్లాలో బెల్లంపల్లి అసెంబ్లీ నియోజక వర్గం అభివృద్ధిలో వెనుకబడి ఉందనీ ఇందుకు పాలకులే కారణమని సీపీఐ అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి రేగుంట చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం రోజున బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...




బెల్లంపల్లి పట్టణ ప్రజల నివాస స్థలాలకు పట్టాలు ఇస్తామని చెబుతూ ఓట్లు దండుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రతినిత్యం జీవోలు జారీచేసిన నేటికీ అనేక సంవత్సరాలుగా ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు సర్వే చేస్తున్నారు. కానీ బెల్లంపల్లి పట్టణ ప్రజలకు ఇళ్ళ స్థలాల పట్టాలు ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. బెల్లంపల్లి పట్టణంలో వందపడకల ఏరియా ఆసుపత్రి నిర్మించినప్పటికి ఆసుపత్రిని ప్రారంభించడం లేదన్నారు. నియోజకవర్గంలోని వేమనపల్లి, భీమిని, కన్నెపల్లి, కాసిపేట తదితర మండలాల్లోని మారుమూల గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేదని ఆయన అన్నారు. ఇళ్ల లేని పేదప్రజలకు ప్రభుత్వం మూడు లక్షల రూపాయలు ఇస్తామనడం కాదని స్వంత స్థలాలు ఉన్న పేదలకు 10 లక్షలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 40 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తుందని పొత్తు ఉన్నా లేకున్నా ప్రధానంగా బెల్లంపల్లి నియోజకవర్గంలో సీపీఐ పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ నెల 18న బెల్లంపల్లి అసెంబ్లీ నియోజక వర్గ జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అన్ని మండలాల్లో తహాశీల్దార్ కార్యాలయాల ఎదుట, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టౌన్ సెక్రటరీ దాసరి శ్రీధర్, జిల్లా సమితి సభ్యులు బొంతల లక్ష్మి నారాయణ, ఎళ్తూరి శంకర్, బొంకూరి రాంచందర్, బియ్యాల ఉపేందర్, బి. తిలక్ అంబేద్కర్, గుండా చంద్ర మాణిక్యం, పోతుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం మండల కేంద్రములో మిట్ట మధ్యాహ్నం తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

*జన్నారం, ప్రభాతవార్త :*

ఇంతకు ముందు రోజుల్లో ఇంట్లో దొంగలు పడ్డారు అంటే ఏదో అర్ధ రాత్రి పడ్డారు అనుకునేవారు కానీ ఇప్పుడు దొంగలకు టైంతో మాకు పని లేదు. ఇంటికి తాళం వేసి ఉందా చాలు అనుకుని తెలివిగా ఇంట్లో దూరి దోచుకుంటున్నారు. ఇలాంటి సంఘటనే బుధవారం నాడు జన్నారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన లక్ష్మినారాయణ తన బంధువుల ఫంక్షన్ ఉందని భార్యభర్తలు ఇద్దరు ఇంటికి తాళం వేసుకుని వెళ్ళారు. మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో ఆ ఇంట్లో దొంగలు పడి దోచుకున్నారు అనే విషయం తెలుసుకొని హుటాహుటిన ఇంటికి వచ్చారు. ఈ సంఘటనలో ఇంట్లో దాచిపెట్టిన లక్ష రూపాయల నగదు మరియు నాలుగు తులాల బంగారం దోపిడీకి గురైందని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిసరాలు అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి పక్కవారిని కూడా అడిగి వివరాలు తెలుసుకున్నారు. దర్యాప్తు చేపట్టి దొంగలను తొందరగా పట్టుకుంటామని తెలిపారు.

## పోషకాహార లోపం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

*జనగామ టౌన్, డిసెంబరు14 ప్రభాతవార్త :*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోషకాహార లోపంగల పిల్లలను పరీక్షించుటకు స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్



కల్పనాదేవి పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఏసీడీపీవో విక్టోరియా, ఆరోగ్యసిబ్బందితో కలిసి బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా స్థానిక సత్రం కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఉపజిల్లా వైద్యా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కరుణశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం డాక్టర్ కరుణశ్రీ పోషకాహార లోపంగల పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలియచేశారు. పోషకాహార లోపంతో పిల్లల్లో శారీరక, మానసిక పెరుగుదల లోపిస్తుందని తెలియచేశారు. అనంతరం డాక్టర్ కల్పనాదేవి పోషకాహార లోపం గల పిల్లలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యసిబ్బంది క్రమంతప్పకుండా పిల్లలను పరీక్షించి లోపాలుంటే తదుపరి పరీక్షలకోసం ఆరోగ్యకేంద్రానికి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ జూకంటి లక్ష్మీ శ్రీశైలం, సామాజిక ఆరోగ్య అధికారి ఎంఎం.రహమాన్, డీపీహెచ్ఎన్‌వో రమాదేవి, ఏఎన్ఎం అనిత, అంగన్‌వాడీ టీచర్ వేముల స్వర్ణలత, ఆశ వర్కర్లు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా తీర్మాణం

*జనగామ టౌన్, డిసెంబరు14 ప్రభాతవార్త :*

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చూడాలని తీర్మాణం చేసినట్లు జనగామ పట్టణ బీఆర్ఎస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు తెలిపారు. జనగామ పట్టణంలోని 30వ వార్డులో బూత్‌లెవల్ కమిటీల నిర్మాణంకోసం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఊడుగుల నర్సింహులు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం



చేపట్టిన సంక్షేమ పథకాలు కళ్యాణలక్ష్మీ, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు పెన్షన్లు ఇండ్లు లేనివారికి ఇండ్లు కట్టించుట తదితర సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా చూడాలని సమావేశంలో తీర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బుధవారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వివాహ దినోత్సవం సందర్భంగా శుభాకంక్షలు తెలియచేశారు. సమావేశంలో తిప్పారపు ఆనంద్, మిద్దెపాక లెనిన్, తిప్పారపు విజయ్, గడిపె రాజు, పులిభరత్, బొల్లం సుభాష్, ఉప్పుగల రమేష్, బొట్ల రమేష్, నల్లసాయి, నమిలే శంకర్, మెంట నర్సింగరావు,మ ఆదారపు మరియా, బొల్లం లక్ష్మీ, తిప్పారపు టింకు తదితరుల పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

*కొడకండ్ల, డిసెంబరు14 ప్రభాతవార్త :*

మండలంలోని రామవరం గ్రామంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఒడపల్లి వీరేష్ ఇటీవల హైదరాబాద్‌లో రోడ్డుప్రమాదంలో మృతిచెందగా దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబానికి రూ.13,500 నగదు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా ఆర్థికసాయం అందించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు సిందెరామోజీ, మదుల శిరీషమల్లేశ్, తండా ఆంజనేయులు, సింది సందీప్, తాడోజు సోమరాములు, తోట మురళి, కొడగాని నవీన్, ఎడెల్లి రణదీర్, మేటి సోమరాములు, గరిడే శ్రీనివాస్, కాంతరి సురేష్, కె.కర్ణాకర్, మేటి నరసింహస్వామి, కొడగాని నగయ్య ఉన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు14 ప్రభాతవార్త :*

తెలంగాణ కాంగ్రెస్ స్ట్రాటజీ అండ్ సోషల్‌మీడియా వార్‌రూమ్, కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కార్యాలయంపై పోలీసుల దాడి అలాగే సీజ్‌చేయడం పట్ల నిరసనగా డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా శిరీష్‌రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతిపై ప్రజలకు తెలియచేస్తూ చైతన్యపరుస్తుంటే ఓర్వలేక టీఆర్ఎస్‌ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అరెస్టుల ద్వారా అణచివేస్తుందని విమర్శించారు. రాబోయేరోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని శిరీష్‌రెడ్డి హెచ్చరించారు. రాస్తారోకో చేస్తున్న వారిని పోలీసులు అరెస్టుచేసి వారి సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, జిల్లానాయకులు కొలిపాక సతీష్, సాధం గట్టయ్య, కిసాన్‌సెల్ అధ్యక్షులు సింగాపురం వెంకట య్య, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు నలిమెల ఏలియా, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల తిరుపతి, నునావత్ సుమన్‌నాయక్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, మండలనాయకులు నక్కపాపయ్య, చేపూరి ప్రభాకర్ పాల్గొన్నారు.



**-యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా..:**

**పాలకుర్తి..:**

కాంగ్రెస్ వ్యూహకర్తసునీల్ కార్యాలయం పై పోలీసుల దాడి సీజ్‌చేయడంపట్ల నిరసనగా బుధవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎం.హరీష్ బైరు భార్గవ్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకను అరెస్టుల ద్వారా అణచివేస్తుంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అరెస్టుచేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్ర మంలో కారుపోతుల శ్రీనివాస్, భాసనకర్, మహేష్, నీరటి చంద్రయ్య, శ్రీకాంత్, బత్తిని అశోక్, గడ్డం బాబు, శ్రావణ్‌కుమార్, ఉపసర్పంచ్ బోడ మహేందర్, రాజు, ప్రశాంత్, గణేష్, అనిల్, రమేష్ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వనంటున్న తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

### -కలెక్టరేట్ కార్యాలయ ఏవోకు వినతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అర్హులైన దళిత, మైనార్టీ, ఒంటరి మహిళలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వనంటున్న లింగాలఘణపురం తహసీల్దార్‌పై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కేవీపీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత అన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఏవోకు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా లలిత మాట్లాడుతూ లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల జాబితాలో పేరు ఉన్నా కూడా తహసీల్దార్ నీకు అధికారం లేదు నువ్వు అడగకూడదు ఒంటరి మహిళలకు ఇండ్లు ఇవ్వాలా అని, ఏం చేసుకుంటావో చేసుకో అని తహసీల్దార్ దుర్భాషలాడడం విచారకరమన్నారు. కూలీపనిచేసుకుంటు జీవనం కొనసాగిస్తున్న ఒంటరి మహిళలకు ఇండ్లు వద్దా అని ప్రశ్నించారు. మహిళలను గౌరవంగా చూడాల్సిన అధికారి మహిళలపట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా తహసీల్దార్ మాటలను వెనక్కి తీసుకోవాలని మహిళలకు వెంటనే క్షమాపణ చెపిప ఆ మహిళలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్‌చేశారు. లేనియెడల కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మబ్బు ఉప్పలయ్య, మేడ శోభ, దుక్కిపాటి మేరీ, ఎండి అతియ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



## ఇండ్లు, ఇండ్ల స్థలాలకోసం పాదయాత్ర.. ధర్నా

*లింగాలఘణపురం, డిసెంబరు14 ప్రభాతవార్త :*

ఇండ్లు, ఇండ్ల స్థలాలకోసం పెద్దఎత్తున లింగాలఘణపురం మండలం కుందారం క్రాస్‌రోడ్డునుంచి జనగామ జిల్లాకలెక్టర్ కార్యాలయం వరకు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ పాదయాత్ర, ధర్నా కారక్రమానికి వ్యవసాయ కారినమక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్ అధ్యక్షత వహించగా ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు ఎండి.అబ్బాస్, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్ ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కే వరకు పోరాటం ఆగదని వారు ఈసందర్భంగా హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడడంలో భాగంగా నిరుపేదలు చేస్తున్న భూమి, ఇళ్లస్థలాల పోరాటం చట్టవ్యతిరేకమైంది కాదని, ఇది రాజ్యాంగబద్ధమైన పోరాటమని వారన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు చేసిన వాగ్ధానాన్ని మరిచిపోవడం మూలంగానే ప్రజలు ప్రత్యక్ష పోరాటంలోకి వస్తున్నారని, ఇప్పటికే జిల్లాలో రాష్ట్ర వ్యాప్తంగా వందలాది ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయని, పోగా మిగిలినటువంటి భూములను దక్కించుకోవడం కోసం పేదలు చేస్తున్న ఈ న్యాయమైన పోరాటానికి చట్టబద్ధత ఉండదని వారు గుర్తుచేశారు. ప్రభుత్వాలే గనక ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకుంటే పేదలకు ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. జిల్లాలోని నెల్లుట్ల -పటేల్‌గూడెం, చిలుకూరు మండలంలోని రాజవరం గ్రామంలో పేదలు చేస్తున్న పోరాటాన్ని గుర్తించాలని, వారికి అట్టి భూమిలో ఇంటి స్థలం పట్టాలు ఇవ్వాలని వారు అధికారులను డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ అది ప్రభుత్వ భూమేనని, పై అధికారులతో మాట్లాడి పేదలకు ఇస్తామని అన్నారు. ధర్నా అనంతరం వ్యవసాయ కార్మికసంఘం నాయకులు పేదల తరుపున ఇచ్చిన వినతిపత్రాన్ని కలెక్టర్ తరుపున జనగామ ఆర్డీవోకు అందచేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోటి దేవదానం, బొట్లశేఖర్, నాయకులు గంగాపురం మహేందర్, కుమార్, ఉపేందర్, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జలశుద్ధి కేంద్రానికి శంకుస్థాపన

*పాలకుర్తి డిసెంబరు14 ప్రభాతవార్త :*

విద్యార్థులకు ఆరోగ్యకరమైన తాగునీరు అందించాలనే సదుద్దేశంతో మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 1994బ్యాచ్ మిత్రులు 1లక్ష రూపాయల ఆర్థికసాయంతో చేపట్టి జలశుద్ధికేంద్రానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు తమవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో 1994బ్యాచ్ పూర్వ విద్యార్థులందరు కలిసి తమంతు సహాయం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీరమనేని వెంకటేశ్వరరావు, సిహెచ్.శ్రీనివాస్, మామిండ్ల సోమల్లు, నాగరాజు, డీవీఆర్‌శర్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# విద్యార్థులను దండిస్తే కఠిన చర్యలు తప్పవు

**- ప్రతి పాఠశాలలో డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేయాలి - కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** పాఠశాలల్లో విద్యార్థులను దండిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు.బుధవారం కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ పరిధిలోని ఐసిపిఎస్ ఆధ్వర్యంలో 'పాఠశాలలో శారీరక దండన నిర్మూలన'పై ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో,జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు వ్యక్తిగత సమస్యలను పిల్లలపై చూపకూడదని అన్నారు.తోటి విద్యార్థుల ముందు ఒకే విద్యార్థిని కించపరిచినట్లుగా మాట్లాడకూడదని,అటువంటి సందర్భంలో విద్యార్థి మానసికంగా కుంగిపోయే అవకాశం ఉంటుందని తెలిపారు.పిల్లలను మార్చడానికి కౌన్సిలింగ్ చేయాలే తప్ప,దండించరాదని సూచించారు. విద్యార్థులను దృక్కోణంలో చూడాలని అన్నారు.అమ్మానాన్న కంటే పిల్లలు,గురువు మాటనే ఎక్కువగా వింటారని,ఉపాధ్యాయుడు తప్ప పిల్లల ఆలోచన విధానాన్ని ఎవరూ మార్చలేరని తెలిపారు.అన్ని ప్రభుత్వ,ప్రైవేటు





పాఠశాలల్లో,వసతి గృహాల్లో శారీరక దండన నిర్మూలన కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన జైనబ్ దివ్యాంగునికి ట్రై సైకిల్ పంపిణీ చేశారు.అనంతరం జిల్లా న్యాయ సేశాధికార సంస్థ కార్యదర్శి సుజయ్ మాట్లాడుతూ పిల్లలు,వారి సమస్యలను ప్రధాన ఉపాధ్యాయుని దృష్టికి తీసుకువచ్చేందుకు,ప్రతి పాఠశాలలో డ్రాప్ బాక్స్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి పాఠశాలలో మానిటరింగ్ కమిటీ తప్పనిసరిగా ఉండాలని అన్నారు.జిల్లా న్యాయ సేవాధికారం సంస్థ తరపున ఈ కమిటీలో సభ్యునిగా ఒక లాయర్‌ను కూడా నియమిస్తామని తెలిపారు.ఇటీవల విద్యార్థులపై పాఠశాలలో జరుగుతున్న శారీరక దండన నేపథ్యంలో బాల బాలికల రక్షణ సంరక్షణ చట్టాలు,హక్కులు,బాలల రక్షణకై ప్రాథమిక సూత్రలు,బాలల మానసిక సమస్యలపై,అడ్వకేట్ కూకట్ల కొమురయ్య,సైకాలజిస్టు శ్రీనివాస్,డాక్టర్ వర్షిలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ ధనలక్ష్మి, జిల్లా వైద్యాధికారి జువేరియా,జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, డిసిపిఓ శాంత, సిడిపిఓ ఉమారాణి,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి పనులు పకడ్బందీగా చేపట్టాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ**

**ముత్తారం - ప్రభాతవార్త:** మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టుతున్న అభివృద్ధి పనులను డిసెంబర్ చివరికల్లా పూర్తి చేసి పకడ్బందీగా పనులుచేపట్టాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. బుధవారం ముత్తారం మండలం లక్కారం, కేశనపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆమె సందర్శించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టుతున్న మరమ్మత్తులు నాణ్యతగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న నీటికనెక్షన్, విద్యుత్, టాయిలెట్స్ పనులను పూర్తిచేయాలని గ్రౌండ్ లెవలింగ్ పనులు చేపట్టి రంగుల పనులు పూర్తి చేసేవిధంగా చూడాలని సూచించారు. కేశనపల్లి పాఠశాలలో టాయిలెట్స్ పనుల్లో టయిల్స్ సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట పంచాయితీరాజ్ ఈఈ మునిరాజు, ఆర్అండ్‌బి ఈఈ నరసింహాచారి, తాహసీల్దార్ ఆర్.పద్మావతి, ఎంపిడివో కలికోట శ్రీనివాస్, ఇంఛార్జీ ఎంఇవో



పల్లెపాటి సంపత్‌రావు, ఎంపిపి జక్కుల ముత్తయ్య, జడ్పీటీసీ చెలుకల స్వర్ణలత ఆశోక్, రైతుబంధు కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర ంచ్‌లు అత్తె లలిత, నూనెకుమార్, ఎంపివో వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** ఇంటిగ్రెటెడ్ వెజ్,నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, అధికారులను ఆదేశించారు.బుధవారం కొత్తపల్లి మున్సిపాలిటీలో అదనపు కలెక్టర్ పర్యటించారు.ఇంటిగ్రెటెడ్ వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణం పనులు, మన ఊరు మనబడి,నర్సరీలను పరిశీలించి,ఆస్తి పన్ను వసూళ్లపై ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.నర్సరీలను పరిశీలించి, నిర్వాహకులకు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఆస్తి పన్ను,వాణిజ్య,ఇతర లైసెన్స్‌కు సంబంధించిన పన్నులు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కమిషనర్ వేణు మాధవ్,ఏఈ సయ్యద్ అసిఫ్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్ ఫెస్టు ప్రోమోను రిలీజ్ చేసిన అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలలో ఈనెల 30న నిర్వహించచున్న ఆర్ట్ ఫెస్ట్ ప్రోమో వీడియో ను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పి.మధుసూదన్, జిల్లా మైనార్టీ గురుకులాల సమన్వయ కర్త బి. అంబేద్కర్ సమక్షంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ ఆర్ట్ ఫెస్టివల్ గురించి వివరిస్తూ ఈ ఆర్ట్ ఫెస్ట్ లో విద్యార్థులు ఎంతో కళాత్మకంగా సుమారు 250 కళాఖండాలు తయారు చేసినట్లు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ..... విద్యార్థులు తయారు చేసిన కళాఖండాలు ఎంతో అద్భుతమైన కళాకృతులతో సజీవంగా ఉన్నాయని తెలిపారు. ఇటువంటి ఆర్ట్‌ఫెస్ట్ ద్వారా కళ, సంస్కృతికి ప్రోత్సాహాన్ని ఇస్తాయని, విద్యార్థులు తమ సామర్థ్యాన్ని గ్రహించేలా ప్రోత్సాహిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ టీచర్ రేవోజు స్వామి, డిప్యూటి వార్డెన్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.



# మన ఊరు మనబడి పెండింగ్ పనులు డిసెంబర్ చివరివరకు పూర్తిచేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**మంథని - ప్రభాతవార్త:** జిల్లాలో ఎంపిక చేసిన మాడల్ పాఠశాలలో డిసెంబర్ చివరి వరకు మన ఊరు మనబడి పెండింగ్ పనులు పూర్తిచేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని బాలుర జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఊరు మనబడి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని వీటిని డిసెంబర్ చివరి నాటికి పూర్తిచేసి ప్రారంభానికి సిద్దంగా ఉంచాలన్నారు. పనుల్లో భాగంగా పెండింగ్ లో ఉన్న నీటి కనెక్షన్లను, విద్యుత్, టాయిలెట్స్ పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా గ్రౌండ్ లెవలింగ్ త్వరగా పూర్తిచేయాలన్నారు. అనంతరం మండలంలోని కన్నాల గ్రామంలో ఒకే ప్రాంగణంలో ఉన్న జడ్పీహెచ్ఎస్, ఎంపిపిఎస్ పాఠశాలలను కలెక్టర్ పరిశీలించి డైనింగ్ హాల్,కాంపౌండ్‌వాల్, టాయిలెట్స్ బ్లాక్ మరమ్మత్తులతో పాటు నూతన టాయిలెట్ బ్లాక్ నిర్మాణం,గ్రౌండ్ లెవలింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. కలెక్టర్ వెంట పంచాయితీరాజ్ ఈఈ మునిరాజు, ఆర్అండ్‌బి ఈఈ నరసింహాచారి, తాహసీల్దార్ బండి ప్రకాశ్, ఆర్ఐ రాజిరెడ్డి తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టిసారించాలి

**- అదనపు కలెక్టర్ మంద మకరంద్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టిసారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ అన్నారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో సానిటేషన్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. వీధులన్నీ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌ను కలిసిన ఐక్యూ మైండ్స్ సిఈఓ

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌ని, అదనపు జిల్లా కలెక్టర్ చహాత్ బాజ్‌పాయ్‌ని ఐక్యూ మైండ్స్ సిఈఓ, యువ చైతన్య ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ యాసిన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ చహాత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ ఐక్యూమైండ్స్ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉపాధి అవకాశాలపై అభినందించారు. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఐక్యూమైండ్స్ ఆధ్వర్యంలో అందిస్తున్న కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా ఉత్తర తెలంగాణాలో యువతకు, విద్యార్థులకు ఐక్యూ మైండ్స్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను కొనియాడారు. భవిష్యత్‌లో విద్యార్థులకు యువతకు ఉపాధి శిక్షణ మరింత మెరుగుపరిచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూమైండ్స్ నిర్వహకులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

